తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

తెలుగు దిన పత్రిక

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com

best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 188 శనివారం 14 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

భారత్ సమిట్ లక్ష్యం తెలంగాణకు

పెట్టుబడులు ఆహ్వానించడమే

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే భారత్ సమిట్ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు
- భారత్ సమిట్‌ను విపక్షాలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు
- భారత్ సమిట్‌పై మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 13 :

తెలంగాణ ప్రత్యేకతలు, అనుకూలతలను ప్రపంచానికి చాటేందుకు భారత్ సమిట్ నిర్వహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గ్లోబల్ సమిట్ కంటే ముందు భారత్ సమిట్ నిర్వహించినట్లు తెలిపారు. బెంగళూరు, చెన్నై, దిల్లీలో సన్నాహక కార్యక్రమం నిర్వహించామని గుర్తుచేశారు. త్వరలో ముంబయి, అహ్మదాబాద్‌లోనూ సన్నాహక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సమిట్‌కు దాదాపు 70 దేశాల నుంచి 1000 మంది ప్రతినిధులు వచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. కొంతమంది ప్రతినిధులను చివరి నిమిషంలో బీజేపీ ప్రభుత్వం అడ్డుకుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొందరు ఎయిర్‌పోర్టుకు వచ్చాక కూడా వెనక్కి వెళ్లాల్సి వచ్చిందన్నారు.తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే భారత్ సమిట్ లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వాతావరణ మార్పులు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులపై సమిట్‌లో చర్చిస్తున్నామని వివరించారు. తెలంగాణ, హైదరాబాద్‌ను చూపించడం ద్వారా నమ్మకం కలిగించాలని ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత్ సమిట్‌పై కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు, కేసీఆర్‌కు ఎందుకు కోపమో అర్థం కావట్లేదని సీఎం అన్నారు. భారత్ సమిట్‌ను విపక్షాలు గుడ్డిగా వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు."ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టినా వ్యతిరేకిస్తున్నారు. మోదీ ఏది చేసినా కరెక్టే, రాహుల్‌గాంధీ ఏది చేసినా తప్పు అనేలా వ్యవహరిస్తున్నారు. - మిగతా 2 లో

రాష్ట్ర ఆదాయం

హైదరాబాద్ నుంచే 40 శాతం



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- హైదరాబాద్ వేదికగా ప్రారంభమైన భారత్ సమ్మిట్ 2026
- అభివృద్ధి కేంద్రీకృతం కావడం తీవ్ర అసమతుల్యతకు నిదర్శనమన్న మహేశ్ కుమార్ గౌడ్

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 13 :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే సమాన అభివృద్ధి, ఉపాధి అవకాశాల కోసమని, కానీ ప్రస్తుతం రాష్ట్ర ఆదాయంలో సుమారు 40 శాతం కేవలం హైదరాబాద్ నగరం నుంచే వస్తుండటం తీవ్రమైన అసమతుల్యతకు నిదర్శనమని టీపీసీసీ - మిగతా 2 లో




నీటి మళ్లింపుపై

విచారణ జరపాలి

- టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత డిమాండ్
- ఫామ్‌హౌస్‌కు కెనాల్ ఉందా? లేదా? అనే అంశంపై బీఆర్ఎస్ స్పష్టతనివ్వాలన్న కవిత
- గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని వ్యాఖ్య
- సిద్ధిపేటలో టీఆర్ఎస్ కార్యాలయానికి భూమిపూజ చేసిన కవిత దంపతులు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 13 :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఈరోజు సిద్ధిపేట - మిగతా 2 లో



2 లో..

ఎల్‌నినోతో హెల్త్ ఎమర్జెన్సీ

భారత్‌కు డబ్ల్యూహెచ్ఓ హెచ్చరిక

- ఎల్‌నినో ప్రభావంతో ఆరోగ్య ముప్పులు పెరిగే అవకాశముందన్న డబ్ల్యూహెచ్ఓ
- అత్యున్నత స్థాయి అత్యవసర స్పందనను ప్రారంభించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ
- భారత్‌ను హైరిస్క్ దేశంగా గుర్తించి అప్రమత్తం చేసిన వైనం
- వడగాలులు, డెంగీ, మలేరియా, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు, పోషకాహార లోపం ప్రధాన ప్రమాదాలు
- ముందస్తు హెచ్చరికలు, వైద్య సన్నద్ధత, తాగునీటి భద్రతను బలోపేతం చేయాలని సూచన

భారత్‌లో సైన్స్, ఆధ్యాత్మికత ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి



- ప్రధాని నరేంద్ర మోదీ
- కర్ణాటక మైసూర్ యూనివర్సిటీ ప్రాంగణంలో దేశంలోనే తొలి డోమ్ ప్లానిటోరియాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు
- 100 కిలోమీటర్ల క్లబ్‌లో చేరిన బెంగళూరు మెట్రో

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 13 :

భారతదేశంలో సైన్స్ (విజ్ఞానం), ఆధ్యాత్మికత ఒకదానితో ఒకటి కలిసికట్టుగా ముందుకు సాగుతాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. నేటి భారతీయ యువత ఖగోళ శాస్త్రం (ఆస్ట్రోఫిజిక్స్), సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాధిస్తోందని కొనియాడారు. చాముండి కొండల దిగువన ఉన్న మైసూరు యూనివర్సిటీ క్యాంపస్‌లో భారతదేశంలోనే మొట్టమొదటి ఎల్ఈడీ డోమ్ ప్లానిటోరియం కాస్మోస్- మైసూరును ప్రారంభించిన మోదీ అనంతరం ప్రసంగించారు. ఈ క్రమంలోనే దేశంలో విజ్ఞాన శాస్త్రాన్ని ప్రోత్సహించడానికి మైసూరు రాజకుటుంబం - మిగతా 2 లో

సీఎం చంద్రబాబుపై

మండిపడ్డ వైఎస్ షర్మిల



- రాష్ట్రంలో ఫీజు బకాయిలు రూ.6,400 కోట్లు దాటాయన్న షర్మిల
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో క్లియర్ చేస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్న
- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్

తొలివార్త,అమరావతి, నవంబర్ 13 :

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. - మిగతా 2 లో



కొండెక్కిన కోడిగుడ్డు ధర

- గత మూడు నెలలుగా స్థిరంగా ఉండి మళ్లీ పెరిగిన గుడ్డు ధర
- హోల్‌సేల్ మార్కెట్లో డజన్ గుడ్ల ధర రూ.80 నుంచిరూ.96కు చేరిక
- స్వల్ప వ్యవధిలోనే డజన్‌పై ఏకంగా రూ.16 పెరిగిన వైనం

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 13 :

తెలుగు రాష్ట్రాల్లో సామాన్యుడికి కోడిగుడ్డు ధర షాక్ ఇస్తోంది. దాదాపు మూడు నెలల పాటు నిలకడగా ఉన్న గుడ్ల ధరలు - మిగతా 2 లో

అసోం రోడ్డు ప్రమాదంలో

23 మంది దుర్మరణం

- అసోంలోని కజిరంగా సమీపంలో రోడ్డు ప్రమాదం
- మినీ బస్సును ఎదురుగా వచ్చి బలంగా ఢీకొట్టిన కంటైనర్ లారీ
- ఘటనలో 23 మంది దుర్మరణం పలువురికి తీవ్ర గాయాలు
- మృతుల్లో ఎక్కువ మంది పాఠశాల కాలేజీ విద్యార్థులు
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అసోం సీఎం ఆదేశం

2 లో..

పెట్టుబడులే కాదు ప్రాజెక్టులు వేగంగా పట్టాలెక్కుతున్నాయి

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు
- అవసరమైన సహకారం అందిస్తామని పారిశ్రామికవేత్తలకు సీఎం భరోసానిచ్చారు
- విశాఖ భాగస్వామ్య సదస్సు వేదికగా కీలక సమావేశాలు నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



తొలివార్త,అమరావతి, నవంబర్ 13 :

"పారిశ్రామికవేత్తలకు ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటాం, పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులిస్తాం. అవసరమైన సహకారం అందిస్తాం". ఇదీ పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన భరోసా. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ ముందుకు సాగుతోందని సీఎం పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో పెట్టుబడుల ప్రకటనలే కాదు. ప్రాజెక్టులు కూడా వేగంగా పట్టాలెక్కుతున్నాయని స్పష్టం చేశారు.రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు విశాఖ భాగస్వామ్య సదస్సు వేదికగా సీఎం చంద్రబాబు పలు కీలక సమావేశాలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో రూ.1,750 కోట్లతో ఫ్లోట్ గ్లాస్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సెయింట్ గోబెన్ ముందుకొచ్చింది. ఈ ప్లాంట్ ద్వారా 400 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. సంస్థ సీఈవో శ్రీధర్ ముఖ్యమంత్రితో సమావేశమై ఈ వివరాలు వెల్లడించారు.ఇప్పటికే తడ, విశాఖ, కావలిలో తయారీ యూనిట్లు ఉన్నాయని తెలిపారు. ప్లాస్టర్ బోర్డ్, జిప్సమ్ సిస్టమ్స్, ఇన్సులేషన్ రంగాల్లోనూ పెట్టుబడులకు ప్రణాళికలు ఉన్నాయని వివరించారు. విశాఖలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఐఐటీ తిరుపతితో కలిసి నిర్మాణ రంగ ఉత్పత్తుల పరిశోధనలకు ఏపీని కేంద్రంగా ఎంచుకోవాలని చంద్రబాబు సూచించారు. అమరావతి నిర్మాణంలోనూ భాగస్వామి కావాలని ఆహ్వానించారు. తెనాలిలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు శ్రీధర్ - మిగతా 2 లో

ఏకగ్రీవ పంచాయతీలకు

కాసుల వర్షం

- కనిష్ఠంగా రూ.15 లక్షలు, గరిష్ఠంగా రూ.50 లక్షలు
- రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహకాలు
- జనాభా ప్రాతిపదికన మూడు కేటగిరీలుగా నగదు బహుమతులు
- 5 వేలలోపు జనాభా ఉంటే రూ.15 లక్షలు
- 5,001 నుంచి 10 వేల జనాభా ఉంటే రూ.25 లక్షలు
- 10 వేలకు పైగా జనాభా ఉంటే రూ.50 లక్షలు
- పంచాయతీ ఎన్నికల వేళ శాంతిభద్రతల సమస్యల నివారణే లక్ష్యం



తొలివార్త,అమరావతి, నవంబర్ 13 :

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల జోరు కొనసాగుతుంది. ఏకగ్రీవాల కోసం అధికారులు వేచిచూస్తున్నారు. పంచాయతీల్లో ఏకగ్రీవాలు జరిగేలా భారీ ప్రయత్నాలే జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రోత్సాహకాలు పెంచడం ద్వారా ఆకట్టుకుంది. రాష్ట్రంలో తొలిదశ పంచాయతీ ఎన్నికలకు నేడు (శుక్రవారం) నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఏకగ్రీవ పంచాయతీలకు అందించే ప్రోత్సాహకాలను ప్రభుత్వం భారీగా పెంచింది. కనిష్ఠంగా రూ.15 లక్షలు, గరిష్ఠంగా రూ.50 లక్షలు అందించనున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకూ ఉన్న నాలుగు కేటగిరీలను 3కు కుదించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ - మిగతా 2 లో

తొలివార్త
RNI : TGTEL/25/A0357
శనివారం 14 - 11 - 2026

సంపాదకీయం

సాధ్యమేనా..?

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా స్వదేశంలో కాలుమోపే సాహసోపేతమైన నిర్ణయం ఇప్పుడు ఉభయదేశాల మధ్యా మళ్ళీ అగ్గిరాజేసింది. నేను వస్తున్నాను, వెంటనే పాస్‌పోర్టు, గుర్తింపుకార్డు ఇవ్వండి అంటూ బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఆమె పెట్టుకున్న దరఖాస్తును, టెర్రరిస్టులకు, నేరస్తులకు అటువంటివి ఇవ్వరు అంటూ అక్కడి ప్రభుత్వం తిరస్కరించింది. విదేశాంగమంత్రి హుమాయూన్ కబీర్ దీనిని డ్రామా అంటూ తీసిపారేశారు. ఆమె నిజంగా బంగ్లాదేశ్ రావాలనుకుంటే ఒకే దారి ఉన్నదంటూ, భారత్--బంగ్లాదేశ్ మధ్య ఉన్న నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని గుర్తుచేశారు. తనను అప్పగించవలసిందిగా భారత్‌ను కోరి, ఆ మార్గంలో బంగ్లాదేశ్ వచ్చి, కోర్టుకు లొంగిపోయి శిక్ష అనుభవించాలన్నారు ఆయన. రెండేళ్ళక్రితం విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేసి, అనేకమంది ప్రాణాలు కోల్పోవడానికి కారకురాలంటూ అక్కడి కోర్టు ఆమెకు ఉరిశిక్ష విధించింది కనుక, వస్తే ఉరితప్పదని అక్కడి చీఫ్ ప్రాసిక్యూటర్ కూడా మరోమారు గుర్తుచేశారు. తనను అరెస్టు చేస్తారని, ఉరితీస్తారని తెలిసికూడా డిసెంబరులో తాను బంగ్లాలో కాలూనడం ఖాయమని, ప్రజలకోసం తాను ప్రాణత్యాగానికి కూడా వెరవనని హసీనా చాలాసార్లు ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ ఆమె రాకతో ముడిపడి అక్కడ హింస రేగింది, ఆమె పార్టీ దాడులకు తెగబడుతూ తమను భయపెట్టేందుకు ప్రయత్నిస్తోందని అక్కడి ప్రభుత్వం ఆరోపణలు చేస్తోంది.ఇలాంటి ప్రయాణాలకు ట్రావెల్ డాక్యుమెంట్ తప్పనిసరి కదా అన్నది భారత్ స్పందన. స్వదేశానికి తిరిగివచ్చే ఆమె హక్కును బంగ్లాదేశ్ ఎలా కాదంటుంది? అన్న ప్రశ్నకు బంగ్లాదేశ్ హైకమిషన్ మరింత చక్కగా సమాధానం చెబుతుందని, అప్పగింత గురించి తాము కొత్తగా మాట్లాడేదేమీ ఉండబోదని భారత విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యల సారాంశం. భారత్ అప్పగించదు, బంగ్లాదేశ్ ఆహ్వానించదు కనుక ఈ సంక్లిష్ట పరిణామాల నేపథ్యంలో ఆమె డిసెంబరులో బంగ్లాదేశ్‌లో అడుగుపెట్టడం జరిగేపని కాదని కొందరి నమ్మకం. అయితే, హసీనా అదేపనిగా వచ్చేనెల వెళ్ళడం ఖాయమని అంటున్నారు కనుక, అనధికారికంగా సరిహద్దులు దాటిపోవడానికి సైతం సిద్ధపడతారా? అని కొందరి అనుమానం. బంగ్లాదేశ్‌లో అవామీలీగ్ కూడా ఆరునూరైనా డిసెంబరులో ఆమె రాక ఖాయమని ఉధృతంగా ప్రచారం చేసుకుంటోంది.లండన్‌లోని మాట్రిక్స్ చాంబర్స్ ద్వారా భారత్‌లోని బంగ్లాదేశ్ హైకమిషన్‌కు పాస్‌పోర్టుకోసం అభ్యర్థించడంతో 26 నెలల తరువాత హసీనా అధికారికంగా తన ప్రభుత్వంతో సంప్రదింపులు ఆరంభించినట్టయింది. భారత్ చేరిన ఏడాదిపాటు ఆమె దాదాపు నిశ్శబ్దంగానే ఉన్నారు. క్రమంగా సామాజిక మాధ్యమాల ద్వారా తన ఉనికిని చాటుకుంటూ, మరుసటి ఏడాది విలేకరుల సమావేశాలను ఏర్పాటుచేయడం వరకూ వచ్చి బంగ్లాదేశ్ మీద ఒత్తిడి పెంచారు. తన గత హోదాలతో సంబంధం లేకుండా కేవలం పాస్‌పోర్టు, పౌరసత్వ గుర్తింపుకార్డు అడిగితే కూడా బంగ్లాదేశ్ తిరస్కరించడం, తన పార్టీని పునరుద్ధరించుకొనే హక్కును ఆమెకు దక్కనివ్వకపోవడం ప్రపంచం గుర్తించింది. ఆరుగురు బ్రిటిష్ ఎంపీలు ఆమె పక్షాన ముందుకు రావడం బంగ్లా ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే పరిణామం. రెండేళ్ళక్రితం బంగ్లాలో రాజకీయ సంక్షోభం, ఆగస్టులో హసీనా భారత్ రాక ఉభయదేశాల సంబంధాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఆమె ప్రబలశత్రువు, బంగ్లా ప్రధాని తారీఖ్ రహ్మాన్ దేశాలన్నీ తిరుగుతున్నారు కానీ, ఢిల్లీలో మాత్రం కాలూనడంలేదు. రహ్మాన్ పర్యటనను హసీనా అప్పగింతతో ముడిపెట్టి, అది జరిగిన తరవాతే పర్యటన ఉంటుందని బంగ్లాదేశ్ ఒత్తిడి తెస్తున్నట్టు వార్తలు వింటున్నాం. రహ్మాన్ వచ్చి, భారత ప్రధానితో ఈ విషయంపై చర్చించివుంటే, ఈ అంశం ఇంత సంక్లిష్టంగా మారేదికాదేమో. ఉభయ దేశాలు ఈపాటికే ఏదో ఒక మార్గాన్ని కనిపెట్టగలిగేవి. రహ్మాన్‌తో సయోధ్యకు భారత్ తనవంతుగా చేసిన ప్రయత్నాలు కూడా తక్కువేమీ కాదు. అయినప్పటికీ, పలు కారణాలరీత్యా హసీనా పేరిట భారత్‌తో ఏ మాత్రం సానుకూలంగా వ్యవహరించకూడదని అక్కడి ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టుంది. కనీసంగా ఉండాల్సిన సుహృద్భావం కూడా లోపించిన కారణంగా అన్ని రంగాలపైనా దాని దుష్ప్రభావం పడింది. ద్వైపాక్షిక వాణిజ్యం పెద్దగా తగ్గకపోయినా, పరస్పరం విధించుకున్న వాణిజ్య ఆంక్షలతో దూరం పెరిగింది. గంగానదీ జలాల ఒప్పందాన్ని సైతం ఈ విభేదాలు ప్రభావితం చేస్తున్నాయి. దేశాన్ని వీడి రెండేళ్ళయిన సందర్భంలో ఆగస్టు 5న ఆమె చేసిన ప్రసంగం బంగ్లా పాలకులతో సంబంధాలను సంక్లిష్టం చేసింది. డిసెంబరులో ఆమె భారత్‌ను వీడుతారా, అది ఎలా జరుగుతుందన్నది అటుంచితే, రాబోయే రెండునెలల కాలం ఉభయ దేశాలకు విషమ పరీక్షే.



ఏకగ్రీవ పంచాయతీలకు కాసుల వర్షం

మొదటిపేజీ తరువాయి - నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.తాజా నిర్ణయం ప్రకారం ఏకగ్రీవమైన వాటిలో 5 వేలలోపు జనాభా ఉండే పంచాయతీలకు రూ.15 లక్షలు, 5,001 నుంచి 10 వేలలోపు జనాభా గల పంచాయతీలకు రూ.25 లక్షలు, పది వేల కంటే మించిన జనాభా గల పంచాయతీలకు రూ.50 లక్షలు ప్రభుత్వం చెల్లించనుంది. ఏకగ్రీవ పంచాయతీలకు ఇప్పటివరకు 2 వేలలోపు జనాభా ఉండే పంచాయతీలకు రూ.5 లక్షలు, 2,001 నుంచి 5 వేలలోపు జనాభా గల పంచాయతీలకు రూ.10 లక్షలు, 5,001 నుంచి 10 వేల లోపు జనాభా గల పంచాయతీలకు రూ.15 లక్షలు, 10 వేలపైన జనాభాగల పంచాయతీలకు రూ.20 లక్షలు ఇచ్చేవారు.ఇప్పుడు వీటిని సవరించడం ద్వారా గ్రామాల్లో పంచాయతీలకు ఏకగ్రీవాలను ప్రోత్సహించడం ద్వారా ఉద్రిక్తతలను నివారించడం ఒక లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది. గ్రామాల్లో ఎన్నికలు సందర్భంగా తలెత్తే శాంతి భద్రతల సమస్యలను గణనీయంగా తగ్గించుకునేందుకు పోలీసు యంత్రాంగంపై ఒత్తిడి సాధ్యమైనంత వరకు తక్కువ చేసేందుకు ఈ ఏకగ్రీవ ఎన్నికలు ఉపకరిస్తాయి. దాదాపు 20 నుంచి 30% గ్రామపంచాయతీలు ఏకగ్రీవాలు అవుతాయని అంచనా వేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. 26 జిల్లాల్లో పంచాయతీలకు తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఇక ఏకగ్రీవాలకు ఈ ప్రోత్సాహకాల ఉత్తర్వులు తెర తీయనున్నాయి.

సీఎం చంద్రబాబుపై మండిపడ్డ వైఎస్ షర్మిల


మొదటిపేజీ తరువాయి - ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఈ పథకం నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు.వైఎస్సార్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేదవాడి చదువుకు పండుగలా ఉండేదని గుర్తుచేశారు. నేడు చంద్రబాబు పాలనలో అదే పథకం వేల కోట్ల బకాయిలతో చదువంటేనే దండుగగా మారిపోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఈ పథకం బకాయిలు రూ.6,400 కోట్లు దాటిపోయాయని, అందులో గత మూడేళ్లలోనే రూ.6,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని ఆమె తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని షర్మిల దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని బకాయిలు క్లియర్ చేస్తామని, నేరుగా కాలేజీల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? అని ఆమె నిలదీశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు దక్కక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఒకవైపు రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని భారీ ప్రచారాలు చేసుకుంటూ, మరోవైపు పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెంచుకుంటూ పోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కొండెక్కిన కోడిగుడ్డు ధర

మొదటిపేజీ తరువాయి - కొద్ది రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. హోల్‌సేల్ మార్కెట్లో డజన్ గుడ్ల ధర గతంలో రూ.80 ఉండగా, నాలుగైదు రోజుల క్రితం రూ.90కి చేరింది. ప్రస్తుతం ఆ ధర ఏకంగా రూ.96కు చేరుకుంది. స్వల్ప వ్యవధిలోనే డజన్‌పై రూ.16 మేర ధర పెరగడంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు.హోల్‌సేల్ ధరలకు అనుగుణంగా రిటైల్ మార్కెట్లోనూ ధరలు ఒక్కసారిగా పుంజుకున్నాయి. గతంలో చిల్లర దుకాణాల్లో రూ.6 నుంచి రూ.7 మధ్య పలికిన ఒక్కో కోడిగుడ్డు ధర, ప్రస్తుతం రూ.7.50 నుంచి రూ.8 వరకు పలుకుతోంది. ఆగస్టు మొదటి వారంలో తగ్గిన గుడ్డు ధర.. డజన్ రూ.80 వద్దే దాదాపు వారం క్రితం వరకు స్థిరంగా కొనసాగింది. అయితే గత కొద్ది రోజులుగా డిమాండ్‌కు తగిన సరఫరా లేకపోవడం వంటి మార్కెట్ పరిస్థితుల నేపథ్యంలో ధరలు వేగంగా పెరిగాయి.నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ సూచించిన హోల్‌సేల్ ధరల ప్రకారం.. నవంబర్ 13 నాటికి హైదరాబాద్‌లో 100 గుడ్ల ధర రూ.640గా ఉండగా, విశాఖపట్నంలో రూ.625 వద్ద నమోదైంది. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరల భారంతో సతమతమవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రధాన పోషకాహార వనరుగా ఉండే కోడిగుడ్డు ధరలు కూడా పెరగడం మరింత భారంగా మారుతోంది. మార్కెట్లో ధరలు ఇంకా పెరుగుతాయా? లేక దిగివస్తాయా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

పెట్టుబడులే కాదు ప్రాజెక్టులు వేగంగా పట్టాలెక్కుతున్నాయి

వెల్లడించారు. పెట్టుబడుల రక్షణ చట్టం పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం పెంచిందని ప్రశంసించారు.దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ జాంటీ రోడ్స్ సీఎంతో భేటీ అయ్యారు. ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న ఆయన భోగాపురం విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేస్తున్న ముక్కం కోస్టల్ వెల్‌నెస్, సర్ఫ్ క్లబ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. రూ.55 కోట్ల పెట్టుబడితో ముక్కం బీచ్‌లో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. సీఎం చంద్రబాబుతో గ్రూప్ ఎండీ శాశ్వత్ గొయెంకా భేటీ అయ్యారు. పుర్వా గ్రీన్ పవర్ ద్వారా రూ.3,286 కోట్ల పెట్టుబడితో 349 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టును ఈ సంస్థ ఏర్పాటు చేస్తోంది. సౌర విద్యుత్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లోనూ పెట్టుబడులను పరిశీలించాలని గొయెంకాను సీఎం కోరారు. విజయవాడలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫస్ట్‌సోర్స్‌ను విశాఖపట్నం, తిరుపతికి విస్తరించాలని పీ4 కార్యక్రమంలో భాగస్వాములు సూచించారు. అమరావతిలో ఖతార్ దేశ కార్యాలయం: భారత్‌లో ఖతార్



రాయబారి మహ్మద్ హసన్ అల్ జబీర్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. పోర్టులు, పెట్రో కెమికల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు సహకరించాలని ఖతార్ రాయబారిని చంద్రబాబు కోరారు. అమరావతిలో ఖతార్ దేశ కార్యాలయం ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. త్వరలోనే ఖతార్ అధికారిక బృందం ఏపీలో పర్యటిస్తుందని రాయబారి తెలిపారు.ఏపీ అభివృద్ధి ప్రస్థానాన్ని అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పేలా విశాఖలో 'టైమ్ ఇంపాక్ట్ డిన్నర్' నిర్వహించారు. 'టైమ్' ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ డామియన్ డగ్లస్‌తో ముఖాముఖిలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడుల పురోగతిని ప్రపంచానికి పరిచయం చేయాలని చంద్రబాబు కోరారు. చంద్రబాబు నాయకత్వం, రాష్ట్ర అభివృద్ధిని డగ్లస్ ప్రశంసించారు. ఏపీ విజయగాథను, అభివృద్ధి నమూనాను ప్రపంచానికి పరిచయం చేస్తామని తెలిపారు.'బిల్డ్ ద నెక్స్ట్ చాప్టర్ ఆఫ్ గ్రోత్' అంశంపై జరిగిన ప్యానెల్ చర్చలో వరాహా క్లైమేట్‌ఏజీకి చెందిన మధుర్ జైన్, పబ్లిసిస్ గ్రూప్ సీఈవో అనుప్రియ ఆచార్య, ఇసుజు మోటార్స్ ఇండియా ప్రెసిడెంట్ రాజేష్ మిట్టల్, ఆసియా అభివృద్ధి బ్యాంకు ఇండియా రెసిడెంట్ మిషన్ కంట్రీ డైరెక్టర్ మియో ఒకా పాల్గొన్నారు. ప్రపంచ వృద్ధికి దోహదపడే భాగస్వామ్యాలు, భవిష్యత్ పెట్టుబడులు, సుస్థిర అభివృద్ధి అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఎల్‌నినోతో హెల్త్ ఎమర్జెన్సీ.. భారత్‌కు డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి - ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వడగాలులు, కరవు, అంటువ్యాధులు, ఆహార కొరత వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) హెచ్చరించింది. ఈ ముప్పును దృష్టిలో ఉంచుకుని అత్యున్నత స్థాయి అత్యవసర స్పందనను ప్రారంభించింది. భారత్‌ను అధిక లేదా అత్యధిక ఆరోగ్య ముప్పు ఎదుర్కొనే దేశాల జాబితాలో చేర్చింది. దక్షిణాసియాలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ముందస్తు సన్నద్ధత అవసరమని స్పష్టం చేసింది.నవంబర్ 2న విడుదల చేసిన వ్యూహాత్మక సన్నద్ధత, స్పందన ప్రణాళికలో డబ్ల్యూహెచ్‌ఓ ఈ విషయాలను వెల్లడించింది. 2026 అక్టోబర్ నుంచి 2027 సెప్టెంబర్ వరకు గ్రేడ్-3 స్థాయి అత్యవసర స్పందన కొనసాగనుంది. ఇది సంస్థలో అత్యున్నత స్థాయి స్పందన. వ్యాధుల గుర్తింపు, పర్యవేక్షణ, నివారణ, వైద్య సేవలు, సమన్వయంపై ప్రధానంగా దృష్టి పెట్టనుంది. తొలి 6 నెలల కార్యకలాపాల కోసం సుమారు 3.5 కోట్ల డాలర్ల నిధులు అవసరమని అంచనా వేసింది. ఎల్‌నినో నేరుగా వ్యాధులకు కారణం కాదని, వాతావరణ పరిస్థితులను మార్చి ఆరోగ్య సమస్యలు పెరిగేలా చేసే ప్రమాద కారకమని డబ్ల్యూహెచ్‌ఓ వివరించింది.సెప్టెంబర్ 5న విడుదలైన ప్రపంచ ఆరోగ్య పరిస్థితుల అంచనాలో భారత్‌ను అధిక లేదా అత్యధిక ముప్పు ఉన్న దేశంగా గుర్తించింది. బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, శ్రీలంక, మాల్దీవులకూ ఇదే తరహా ప్రమాదాలున్నాయని పేర్కొంది.

తీవ్ర ఉష్ణోగ్రతలు: వడగాలుల వల్ల డీహైడ్రేషన్, వడదెబ్బ, గుండె, శ్వాసకోశ, మూత్రపిండాల సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారికి ముప్పు ఎక్కువ.

డెంగీ, మలేరియా: ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో మార్పులు దోమల వ్యాప్తిపై ప్రభావం చూపుతాయి. నీటి కొరతతో ఇళ్లలో నిల్వ చేసే నీటి పాత్రలు దోమల పెరుగుదలకు కారణం కావచ్చు. ఈశాన్య భారతంలో మలేరియా ముప్పునూ నివేదిక ప్రస్తావించింది.

నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు: వరదలు, పారిశుద్ధ్య సమస్యల వల్ల తాగునీరు కలుషితమై లెప్టోస్పిరోసిస్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది.

ఆహార కొరత, పోషకాహార లోపం: వర్షాలు తగ్గితే పంటల దిగుబడి, వ్యవసాయ ఆధారిత ఉపాధి దెబ్బతింటాయి. ఐదేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార సమస్యలు పెరిగే అవకాశం ఉంది. వైద్య సేవలకు అంతరాయం: తీవ్ర వాతావరణ పరిస్థితులు ఆసుపత్రులు, ఔషధ సరఫరా వ్యవస్థలను ప్రభావితం చేయవచ్చు. మధుమేహం, గుండె, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారికి చికిత్స అందడంలో ఇబ్బందులు తలెత్తవచ్చు.

భారత వ్యవసాయం, తాగునీటి అవసరాలు రుతుపవనాలపై ఆధారపడి ఉండటంతో వర్షపాతంలో మార్పులు కీలకంగా మారనున్నాయి. 2026 ఆగస్టులో పార్లమెంటుకు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. సీజన్ మొత్తంలో దీర్ఘకాలిక సగటులో 90 శాతం వర్షాలు కురిసే అవకాశముందని, అంచనాలో 4 శాతం వరకు తేడా ఉండవచ్చని పేర్కొంది.అయితే ఎల్‌నినో ఏర్పడితే రుతుపవనాలు పూర్తిగా విఫలమవుతాయని చెప్పలేమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఎల్‌నినో తీవ్రత, ఏర్పడే సమయం వంటి ఇతర వాతావరణ పరిస్థితుల ప్రభావంపైనా వర్షపాతం ఆధారపడి ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో కరవు పరిస్థితులు ఏర్పడితే, మరికొన్ని చోట్ల భారీ వర్షాలు, వరదలు సంభవించవచ్చు.పిల్లలు, గర్భిణులు, వృద్ధులు, వైకల్యాలున్నవారు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలున్నవారు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముంది. పట్టణ మురికివాడలు, మారుమూల ప్రాంతాల్లో నివసించేవారికి సురక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం, చల్లదనం కల్పించే సదుపాయాలు, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం మరో సమస్య. వ్యవసాయ కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు, వీధి వ్యాపారుల వంటి బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు వడగాలుల బారిన పడే ప్రమాదం ఉంది. ఉపాధి కోల్పోవడం, ఆహార కొరత, వలసల వంటి పరిణామాలు మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపవచ్చని డబ్ల్యూహెచ్‌ఓ తెలిపింది.వాతావరణ మార్పులు అత్యవసర పరిస్థితులుగా మారకముందే స్పందించాలన్నది డబ్ల్యూహెచ్‌ఓ ప్రణాళికలోని ప్రధాన ఉద్దేశం. వ్యాధుల పర్యవేక్షణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించింది. అవసరమైన మందుల నిల్వలు, ఆసుపత్రుల్లో అత్యవసర సేవల కొనసాగింపు, వాతావరణ శాఖలు, ఆరోగ్య విభాగాలు, విపత్తు నిర్వహణ సంస్థల మధ్య సమన్వయం పెంచాలని పేర్కొంది.భారత్‌లో డెంగీ, మలేరియా నివారణ చర్యలు, సురక్షిత తాగునీటి సరఫరా, వడగాలులను ఎదుర్కొనే వైద్య సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎల్‌నినోతో దేశంలోని ప్రతి ప్రాంతంలో ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఏర్పడుతుందని ఈ హెచ్చరిక అర్థం కాదని, స్థానిక వాతావరణ పరిస్థితులు, ముందస్తు సన్నద్ధతను బట్టి ప్రభావం మారుతుందని డబ్ల్యూహెచ్‌ఓ స్పష్టం చేసింది.

భారత్‌లో సైన్స్, ఆధ్యాత్మికత ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి

మొదటిపేజీ తరువాయి -
చేసిన కృషిని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. మైసూర్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడమే కాకుండా, బెంగళూరులోని అత్యంత ప్రతిష్ఠాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఏర్పాటు కోసం భూమిని దానం చేయడం ద్వారా దేశంలో శాస్త్రీయ అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన విజయాల్ని కూడా మోదీ ఈ సందర్భంగా ప్రస్తావించారు. చంద్రయాన్- 3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు. గతేడాది భారత వ్యోమగామి శుభాంశు శుక్లాను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపిన విషయాన్ని కూడా గుర్తుచేశారు."భారతదేశంలో ఆధ్యాత్మికత, సైన్స్ ఎప్పుడూ కలిసే నడుస్తాయి. ఆధునిక పరికరాలు ఏవీ అందుబాటులో లేని కాలంలోనే మన పూర్వీకులు విశ్వాన్ని, గ్రహాల కదలికలను ఎంతో నిశితంగా అధ్యయనం చేశారు. విశ్వంలో ఎన్నో రహస్యాలను ఛేదించడానికి మన ఖగోళ శాస్త్రవేత్తలు ఎంతో సంక్లిష్టమైన గణిత లెక్కలను ఎంతో సులభంగా పూర్తి చేశారు.కర్ణాటక పర్యటనలో ఉన్న ప్రధాని భారతదేశంలో శాస్త్ర, సాంకేతిక రంగాలకు పెద్దపీట వేస్తూ శుక్రవారం రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ నిర్మించిన ఎల్‌ఈడీ డోమ్ ప్లానిటోరియంను ప్రారంభించారు. దీనిని ఖగోళ విజ్ఞానంపై విద్య, పరిశోధన, శిక్షణకు కేంద్రంగా తీర్చిదిద్దారు. ఈ ప్లానిటోరియం ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ప్రజల్లో ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంచడానికి ఇది ఒక అద్భుతమైన పరిశోధన, శిక్షణా కేంద్రంగా ఉపయోగపడుతుందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.సంప్రదాయ ప్లానిటోరియాల మాదిరిగా ఈ మైసూరు కాస్మోస్ ప్లానిటోరియంలో ప్రొజెక్టర్లను ఉపయోగించకుండా వినూత్న సాంకేతికతను వాడారు.15 మీటర్ల వెడల్పు గల వంపు తిరిగిన డోమ్‌పై సుమారు 6150 ప్యానెల్స్‌లో 4.2 కోట్ల వ్యక్తిగత ఎల్‌ఈడీలను అమర్చారు.వీటిని రియల్ టైమ్‌లో కంట్రోల్ చేయవచ్చు. దీంతో నక్షత్రాలు, గ్రహాలు, విశ్వానికి సంబంధించిన దృశ్యాల్ని, మరింత స్పష్టంగా వీక్షించొచ్చు. ఇది సరికొత్త అనుభూతిని కలిగిస్తుంది.ఇదే పర్యటనలో మోదీ- బెంగళూరు నమ్మ మెట్రో పింక్ లైన్‌ను కూడా ప్రారంభించారు. మెట్రో విస్తరణ కేవలం రవాణా ప్రాజెక్ట్ మాత్రమే కాదని, ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించాలనే దేశ లక్ష్యంలో భాగమని వివరించారు. ఢిల్లీ, ముంబయి మెట్రోపాలిటన్ ప్రాంతం తర్వాత 100 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్ కలిగిన మూడో నగరంగా బెంగళూరు నిలిచిందని ప్రధాని చెప్పారు. కొత్త మెట్రో మార్గం వల్ల బెంగళూరులోని విద్యాసంస్థలు, వ్యాపార, సాంకేతిక, వాణిజ్య కేంద్రాలకు కనెక్టివిటీ మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా రైల్వే వ్యవస్థలో వస్తున్న మార్పుల్ని ప్రస్తావించిన మోదీ- వందే భారత్ రైళ్లు, అమృత్ భారత్ స్టేషన్ల ద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకుంటున్నామన్నారు. కర్ణాటకలో చామరాజనగర్, చిక్కమగళూరు వంటి 60కిపైగా స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్లుగా మారుస్తున్నట్లు మోదీ వెల్లడించారు.

అసోం రోడ్డు ప్రమాదంలో 23 మంది దుర్మరణం

మొదటిపేజీ తరువాయి - అసోంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కజిరంగా సమీపంలోని జాతీయ రహదారిపై ప్రయాణికులతో వెళుతున్న మినీ బస్సు, కంటైనర్ ట్రక్కు ముఖాముఖి ఢీకొన్న ఘోర ప్రమాదంలో కనీసం 23 మంది దుర్మరణం పాలయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం అందుతోంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొకాఖాట్ నుంచి నాగావ్ వైపు వెళుతున్న మినీ బస్సు (ట్రావెలర్) కజిరంగా కోహోరా పరిధిలోని హాథీకూలి టీ ఎస్టేట్ సమీపంలో గల రంగాజన్ వద్ద జాతీయ రహదారి 715పై ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎదురుగా వేగంగా వస్తున్న కంటైనర్ ట్రక్కును మినీ బస్సు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు మినీ బస్సు పూర్తిగా నుజ్జునుజ్జయి ప్రయాణికులు లోపలే ఇరుక్కుపోయారు.సమాచారం అందుకున్న వెంటనే స్థానిక ప్రజలు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాదం జరిగిన సమయంలో వాహనం నుంచి మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. తొలుత ఏడుగురు మరణించినట్లు సమాచారం వచ్చినప్పటికీ, సహాయక చర్యలు ముమ్మరం చేసే కొద్దీ మృతుల సంఖ్య 23కు చేరింది.ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 27 నుంచి 35 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది కళాశాల విద్యార్థినులతో పాటు కజిరంగా హైస్కూల్ విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడిన పలువురిని వెంటనే స్థానిక కోహోరా మోడల్ ఆసుపత్రికి తరలించారు. వారిలో పరిస్థితి విషమంగా ఉన్న బాధితులను మెరుగైన వైద్యం కోసం జోర్హాట్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.నేషనల్ పార్క్ పరిసర ప్రాంతాల్లో నిర్దేశించిన వేగ పరిమితి నిబంధనలను ఉల్లంఘించి మినీ బస్సు మితిమీరిన వేగంతో వెళ్లడమే ఈ ఘోర ప్రమాదానికి కారణమని ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. అతివేగం కారణంగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టారు.ఈ దుర్ఘటనపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి అతుల్ బోరా వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు.

భారత్ సమిట్ లక్ష్యం తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించడమే

మొదటిపేజీ తరువాయి - మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్, రేడియల్ రోడ్లను వ్యతిరేకించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. గిగ్ వర్కర్ల పాలసీని రేపటి నుంచి అమలు చేయాలని నిర్ణయం. గిగ్ వర్కర్ల సమక్షంలో పాలసీ అంకితం చేయాలని రాహుల్‌ను ఆహ్వానించాం. రాహుల్‌గాంధీ భారత్ సమిట్ ముగింపు సందేశం ఇస్తారన్న



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.రాష్ట్ర తెలంగాణ విధానాల వివరణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నామన్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడించారు.

రాష్ట్ర ఆదాయం హైదరాబాద్ నుంచే 40 శాతం

మొదటిపేజీ తరువాయి - అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈరోజు ప్రారంభమైన 'భారత్ సమ్మిట్-2026' సదస్సులో భాగంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ - ఎకనామిక్ జస్టిస్' చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే అభివృద్ధి కేవలం రాజధాని నగరానికే పరిమితం కాకుండా రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆదిలాబాద్, ములుగు, నారాయణపేట వంటి వెనుకబడిన జిల్లాల్లోనూ పరిశ్రమలు భారీగా ఏర్పాటు కావాలని, అప్పుడే సమగ్ర ఆర్థిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఆదాయ వనరులు రాష్ట్రమంతటా విస్తరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతాల వారీగా ఉన్న వ్యత్యాసాలను తొలగించి, సమతుల్య అభివృద్ధి సాధించడమే తెలంగాణ అసలైన లక్ష్యమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ భారత్ సమ్మిట్‌లో రాష్ట్ర ప్రగతి, ఆర్థిక న్యాయంపై పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

నీటి మళ్లింపుపై విచారణ జరపాలి



మొదటిపేజీ తరువాయి - జిల్లా పర్యటనకు వచ్చిన కవిత, తన భర్తతో కలిసి పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు ప్రత్యేకంగా కెనాల్ ఉందా లేదా అనే విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ స్పష్టం చేయాలని కవిత ప్రశ్నించారు. మౌనంగా ఉన్నంత మాత్రాన నిజాలు అబద్ధాలు కావని ఆమె పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతితో తనకు ఎలాంటి సంబంధం లేదని ఈ సందర్భంగా ఆమె తేల్చిచెప్పారు. ప్రజల తరఫున తప్పులను ఎత్తిచూపుతూ ప్రశ్నిస్తుంటే, తనపై ఎదురుదాడి చేయడం సరైంది కాదన్నారు.తన వ్యక్తిగత ఆస్తులకు సంబంధించి వస్తున్న విమర్శలపై స్పందిస్తూ కవిత తీవ్రస్థాయిలో సవాల్ విసిరారు. "నేను.. నా అఫిడవిట్‌లో చూపినదానికంటే ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా.. ప్రజలకు రాసిస్తా" అని ఆమె స్పష్టం చేశారు.

సాహెబ్ నగర్‌లో విద్యాభివృద్ధికి రూ.85 లక్షలతో శంకుస్థాపన

చేసిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్ నవంబర్ 13 (తొలివార్త) : బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్‌లో త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు రూ.85 లక్షల నిధులతో నూతన అంగన్వాడీ భవనం మరియు ప్రాథమిక పాఠశాలకు అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు పాల్గొని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. చిన్నారులకు అంగన్వాడీ స్థాయి నుంచే మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదులను నిర్మించడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మనోజ్,సతీష్ చౌదరి,మహేష్,శ్రీకాంత్ రెడ్డి,సంతోష్ రావు, నరేష్, రాజు యాదవ్,స్కూల్ ప్రిన్సిపాల్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి

మాల ధరించిన పిట్టలగూడెం స్వాములు

కాషాయ వస్త్రధారంలో స్వాములు గ్రామంలో హనుమాన్ భక్తి పర్వం పూజలు భజనలు సంకీర్తనలతో ఆధ్యాత్మిక వైభవం



గుర్రంపోడు నవంబర్ 13 (తొలివార్త) : పిట్టలగూడెం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ఆంజనేయ స్వామి పట్ల తమ భక్తిని చాటుకుంటూ పిట్టలగూడెం గ్రామానికి చెందిన పలువురు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి మాలను ధరించారు. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం గురుస్వామి చేతుల మీదుగా ఈ దీక్షా మాలలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం, గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ మండల దీక్షను చేపట్టినట్లు తెలిపారు. దీక్షా కాలంలో నియమ నిష్ఠలతో ఉంటూ, నిత్యం హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. భక్తులు భక్తిపారవశ్యంతో భజనలు, భక్తి సంకీర్తనలు ఆలపిస్తూ స్వామివారిని స్మరించుకున్నారు. జై హనుమాన్ నామస్మరణతో గ్రామం మార్మోగింది. భక్తులందరూ స్వామివారి సేవలో పాల్గొని,ఆంజనేయస్వామి ఆశీస్సులు పొందారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భక్తిభావం, ఐకమత్య, సాంప్రదాయాలు మరింత పెంపొందుతాయని గ్రామస్తులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మలదరణ స్వాములు ఆలయ అర్చకులు గురుస్వామి కొప్పోజు సతీష్, కట్ట యాదయ్య,దోటి అనిల్, పాసు శివ,బొల్లం రమేష్, కట్ట అంజయ్య, బొంగరాల మధు,బండారు వేణు స్వాములు మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

లబ్ధిదారులకు సూచించిన ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి





వలిగొండ నవంబర్ 13 (తొలివార్త) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఎం. తుర్కపల్లి, వెంకటాపూర్, మొగిలిపాక, నర్సాపూర్ గ్రామ పంచాయతీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి సందర్శించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, ఇళ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, పనుల పురోగతిని సమీక్షించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, సంబంధిత అధికారుల సూచనలు పాటిస్తూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతంగా అమలయ్యేందుకు లబ్ధిదారులు పూర్తి సహకారం అందించాలని ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి కోరారు.

నాగుల చవితి జాతరలో పాల్గొని నాగులమ్మ తల్లిని దర్శించుకున్న

ఎంపీడీవో ముత్యాలరావు





భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలివార్త) : అశ్వాపురం మండలంలోని సంద్రలబోడు గ్రామపంచాయతీ పరిధిలో నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన నాగుల చవితి జాతరలో ఎంపీడీవో ముత్యాలరావు పాల్గొని నాగులమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న వివో భవనాన్ని సందర్శించి భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే వివో భవనానికి సంబంధించిన మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంద్రలబోడు గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం నాగమణి ఉప సర్పంచ్ కొండ్రు విజయకుమారి చింతిర్యాల గ్రామపంచాయతీ సర్పంచ్ ఎనిక ఉషారాణి సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతనేని సురేష్ పంచాయతీ సెక్రటరీ రమేష్ మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, నాయకులు తెల్లం వెంకటేశ్వర్లు మరియు గ్రామ ప్రజలు గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.నాగుల చవితి జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి నాగులమ్మ తల్లిని దర్శించుకన్నారు.

కిడ్నీ బాధితురాలికి శ్రీ నృసింహ సేవా

వాహిని రూ.15 వేల ఆర్థిక సాయం అందజేత

భద్రాచలం, నవంబర్ 13 (తొలివార్త) : కిడ్నీ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న భద్రాచలం పట్టణానికి చెందిన అర్జునపూడి నవత అనే మహిళకు శ్రీ నృసింహ సేవా వాహిని ఆపన్నహస్తం అందించింది.వైద్య చికిత్స నిమిత్తం ఆమెకు రూ.15,000 ఆర్థిక సహాయాన్ని శ్రీ గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి, శ్రీ నృసింహ సేవా వాహిని ద్వారా అందించారు. ఈ సందర్భంగా బీజేపీ యువ నాయకులు కుంజా సంతోష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నృసింహ స్వామి ద్వారా భక్తుల విశ్వాసానికి అనుగుణంగా వారి కోరికలు నెరవేరేలా ఆధ్యాత్మిక సేవలు అందిస్తూ, సోషల్ మీడియా వేదికగా సమకాలీన ధర్మ సందేహాలకు సమాధానాలు అందిస్తున్న కృష్ణ చైతన్య స్వామి సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.మానవసేవే మాధవ సేవ అనే ధర్మాన్ని ఆచరణలో చూపిస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్న నవతకు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె భద్రాచలం పట్టణ అధ్యక్షులు విజ్జగిరి రాజా కిరణ్, హరిబాబు, సాయి కౌశిక్, రాజేష్, శేఖర్, డిపో యూత్ సభ్యులు పండా అమృతరావు (అంబు), తాళ్ళ నాగరాజు, శీలం నాగరాజు, సవలం వంశీ, తాళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంలో చైర్‌పర్సన్ వినూత్న అడుగు..

వార్డుల వారీగా కాకుండా సామూహిక శుభ్రతకు శ్రీకారం...!

14వ వార్డు నుండి ప్రత్యేక శుభ్రత కార్యక్రమం ప్రారంభం





చౌటుప్పల్, నవంబర్ 13 (తొలివార్త) : పరిసరాల పరిశుభ్రతతోనే పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యమన్న ముందుచూపుతో చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు.సాధారణ రోజువారీ పనులతో పాటు,క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు మరింత ప్రభావవంతంగా కనిపించేలా ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.పురపాలక సిబ్బంది ప్రతిరోజూ అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నప్పటికీ,తమ ప్రాంతాల్లో పనులు సరిగ్గా జరగడం లేదని కొందరు ప్రజల నుండి ఫిర్యాదులు అందాయి.దీనిపై చైర్‌పర్సన్ దీర్ఘకాలిక ఆలోచనతో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు.పారిశుద్ధ్య కార్మికులను విడివిడిగా కాకుండా,అందరినీ ఒకేసారి ఒక వార్డుకు కేటాయించి సామూహికంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని నిర్ణయించారు.దీనివల్ల తక్కువ సమయంలోనే ఆ వార్డు పూర్తిగా శుభ్రపడటమే కాకుండా,పురపాలక సంఘం చేపడుతున్న పనులు ప్రజలకు ప్రత్యక్షంగా తెలుస్తాయని భావించారు.ఈ వినూత్న కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ 14వ వార్డు నుండి ప్రారంభించారు.స్థానిక కౌన్సిలర్లతో కలిసి వార్డులో పర్యటించిన చైర్‌పర్సన్,పారిశుద్ధ్య కార్మికులందరితో కలిసి పనులను స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కాలనీవాసులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పట్టణంలోని అన్ని వార్డుల్లోనూ ఇదే తరహాలో శుభ్రత కార్యక్రమాన్ని కొనసాగిస్తామని,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చైర్‌పర్సన్ స్పష్టం చేశారు.చైర్‌పర్సన్ తీసుకున్న ఈ సాహసోపేతమైన, ముందుచూపు నిర్ణయంపై మరియు తమ ప్రాంతం పరిశుభ్రంగా మారడంపై14వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్‌తో పాటు స్థానిక కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్,స్థానికులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల

మూత్రశాలల నిర్మాణంపై పరిశీలించిన ఎల్.బి.నగర్ ఎం. ఎల్. ఎ.సుధీర్ రెడ్డి

ఎల్.బి.నగర్ నవంబర్ 13 (తొలివార్త) : హయత్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం నూతనంగా నిర్మిస్తున్న మూత్రశాలలను స్థానిక బస్తీవాసులతో కలిసి పరిశీలించిన ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులు మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ గోడకు ఆనుకుని మూత్రశాలలు నిర్మించడం వల్ల చుట్టుపక్కల నివాస ప్రాంతాల్లో దుర్వాసన వ్యాపించి స్థానికులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని కావున వాటి నిర్మాణ స్థలాన్ని మార్చాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన సుధీర్ రెడ్డి గారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఇంత పెద్ద పాఠశాల నందు మూత్రశాలలు కూడా ఎంతో ముఖ్యం అని తెలిపారు.మూత్రశాలల నిర్మాణాన్ని పాఠశాల ప్రహరీ గోడ నుంచి ఐదు అడుగుల లోపలికి జరిపి చేపట్టాలని దుర్వాసన బయటకు వ్యాపించకుండా తగిన ఎగ్జాస్ట్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే మూత్రశాలల నిర్వహణ కోసం నెల,నెల ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న డైనింగ్ హాల్‌ను కూడా ఎమ్మెల్యే గారు పరిశీలించారు.నిర్వహణ లేకపోవడంతో డైనింగ్ హాల్ చెత్తాచెదారంతో నిండిపోయి నిరుపయోగంగా మారడాన్ని గమనించారు.వెంటనే డైనింగ్ హాల్‌లో ఫ్లోరింగ్



పనులను దాతల సహాయంచే మరమ్మతులు చేయించి అవసరమైన బండలు వేయించి ప్రస్తుతం ఉన్న వంటశాలను డైనింగ్ హాల్‌లోకి మార్చి వినియోగంలోకి తీసుకువస్తామని తెలిపారు.విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు స్థానిక బస్తీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్,సీనియర్ భారస నాయకులు భాస్కర్ సాగర్,దీపావళి శ్రవణ్,నక్క దర్శన్,రాకేష్,సందీప్,మధు,రమేష్ ముదిరాజ్,గోపి పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ మహనీయుల విగ్రహాల ఏర్పాటు

కోసం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తో

ఆదివాసీ జేఏసీ నాయకుల సమావేశం



భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలివార్త) : భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆదివాసీ జేఏసీ నాయకులు, ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తో ఆదివాసీ యోధులు భగవాన్ బిర్సా ముండా సోయం గంగులు గార్ల విగ్రహాల ఏర్పాటు విషయమై చర్చించారు.సాయంత్రం 4 గంటలకు భద్రాచలంలోని స్థానిక అధికారులతో స్థల పరిశీలన కార్యక్రమం నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆదివాసీ జేఏసీ నాయకులు కుంజా ధర్మారావు, పూనెం వీరభద్రం, గుండు శరత్, తెల్లం రమణయ్య, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఫారంపాండ్ నిర్మాణ పనులకు శ్రీకారం

వర్షపు నీటి సంరక్షణతో రైతులకు ఎంతో ప్రయోజనం సర్పంచ్ దేశభయిన బాలస్వామి యాదవ్



వలిగొండ నవంబర్ 13 (తొలివార్త) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే దిశగా ఫారంపాండ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన రైతు కందుల నరసింహ వ్యవసాయ భూమిలో వికసిత్ భారత్ -- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పథకం కింద ఫారంపాండ్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ దేశభయిన బాలస్వామి యాదవ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఫారంపాండ్ నిర్మాణం వల్ల వర్షపు నీటిని వృథాగా పోకుండా వ్యవసాయ భూమిలోనే నిల్వ చేసుకోవచ్చని తెలిపారు. నిల్వ చేసిన నీటిని పంటలకు అవసరమైన సమయంలో సాగునీటిగా వినియోగించుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల్లో పంటలను కాపాడుకోవడానికి, నీటి ఎద్దడిని తగ్గించడానికి ఫారంపాండ్లు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అలాగే భూగర్భ జలాల పెంపునకు, నేలలో తేమను కాపాడుకోవడానికి, పశువుల అవసరాలకు నీటిని వినియోగించుకోవడానికి ఫారంపాండ్లు దోహదపడతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జువ్వగాని మధు గౌడ్, కందుల శివ, ఫీల్డ్ అసిస్టెంట్ కందుల సునీత తదితరులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

మాజీ ఎమ్మెల్యే కుమార్తె కుంజ కవిత



భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలివార్త) : తెలంగాణ కాంగ్రెస్ మాజీ ప్రభుత్వ సలహాదారు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ని,హైదరాబాదులో ఆయన నివాసంలో శుక్రవారం మాజీ టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన, మాజీ ఎమ్మెల్యే కుంజా బిక్షం కుమార్తె, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కవిత,ఈ సందర్భంగా, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి కి, కవిత, పూల బొకే చేతికి అందించి శాలువాతో సత్కరించారు .ఈ కార్యక్రమంలో బిందు, అస్లాం, అనిల్, సిద్ధార్థ్ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ పట్టణం లో గ్రంథాలయాన్ని సందర్శించిన

ఆదివాసి జ సి సి రాష్ట్ర నాయకులు అరేం ప్రశాంత్ సోయం సత్యనారాయణ





భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలి వార్త) పాల్వంచ పట్టణంలో ప్రజలకు గాని హాస్టల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మార్చి నుండి త్రాగునీరు సమస్య వాష్ రూమ్, సరైన బుక్స్ మెటీరియల్, లేని సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థిని విద్యార్థులు పాల్వంచ మండలం పరిధిలో కోటి ఐదు లక్షల అంచనా వ్యయంతో గ్రంథాలయం నిర్మాణం చేపట్టిన కనీసం సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గ్రంథాలయాన్ని సంబంధించి మోటర్ లేకపోవడం, వాష్ రూమ్, వాటర్ సమస్య వల్లన విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయం కి వచ్చి చదువుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆసక్తి చూపుని పరిస్థితి సమస్య పట్ల,జిల్లా కలెక్టర్ కి,కార్పొరేషన్ కమిషనర్ కి, ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లిన, పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు కావున స్థానిక అధికారులు, ఎమ్మెల్యే వివిధ రాజకీయ పార్టీ నాయకులు, గ్రంథాలయ చైర్మన్ స్పందించి, గ్రంథాలయంలో వెంటనే నీటి సమస్య మోటర్, సరైన బుక్స్ మెటీరియల్ సదుపాయం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము,

గోల్డెన్ అవర్ లో 1930 డయల్ హెల్ప్ లైన్ కి

ఫిర్యాదు చేస్తే నగదు రికవర్ కి ఎక్కువ అవకాశం


జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలి వార్త) సైబర్ మోసాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేక పర్యవేక్షణ రూ.4.97 లక్షల సైబర్ మోసానికి పోలీసుల చెక్.. బాధితుడి సొమ్ముకు భరోసా రూ.1.62 లక్షలు రిఫండ్.. మరో రూ.3.35 లక్షలు బ్యాంకు ఖాతాల్లో హోల్డ్- 1930కు ఫిర్యాదుతో వేగంగా స్పందించిన జిల్లా సైబర్ క్రైమ్ సెల్ క్రెడిట్ కార్డు మోసంలో రూ.4,97,526 కోల్పోయిన బాధితుడికి జిల్లా పోలీసులు అండగా నిలిచారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ప్రత్యేక పర్యవేక్షణలో సైబర్ క్రైమ్ పోలీసులు వేగంగా స్పందించి బాధితుడి నగదును సురక్షితం చేశారు. ఇందులో రూ.1,62,470 బాధితుడి ఖాతాలోకి రిఫండ్ చేయించగా, మరో రూ.3,35,056ను సంబంధిత బ్యాంకు ఖాతాల్లో హోల్డ్ చేయించారు. అశ్వాపురం మండల పరిధిలోని హెవీ వాటర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న సుశీల్ కుమార్ అనే వ్యక్తి క్రెడిట్ కార్డు నుంచి ఈ నెల 8వ తేదీన నాలుగు విడతల్లో సైబర్ నేరగాళ్లు రూ.4,97,526 నగదును కాజేశారు. వెంటనే అప్రమత్తమైన బాధితుడు 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందిన వెంటనే స్పందించిన జిల్లా సైబర్ క్రైమ్ సెల్ అధికారులు లావాదేవీలను పరిశీలించి సంబంధిత బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకున్నారు. ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో ప్రత్యేక దృష్టి సారించి, నేరగాళ్ల ఖాతాల్లోకి వెళ్లిన నగదును నిలువరించేందుకు చర్యలు చేపట్టారు. పోలీసుల చొరవతో రూ.1,62,470 రిఫండ్ కాగా, మిగిలిన రూ.3,35,056ను హోల్డ్ చేయించడంతో బాధితుడికి చెందిన మొత్తం రూ.4,97,526 సొమ్ముకు భద్రత లభించింది.ఈ ఘటనపై అశ్వాపురం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 162/2026గా ఈ నెల 9వ తేదీన బీఎన్ఎస్ సెక్షన్ 318(4), ఐటీ యాక్ట్ 66 సి 66 డి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే. నరేష్, ఎస్ఐ ఎస్.కే. జుబేదా, సిబ్బంది డి. వంశీకృష్ణ, బి. శ్రావణ్ కుమార్, వి. రజిత, సుప్రియ సమన్వయంతో పనిచేసి బాధితుడి నగదును సురక్షితం చేయడంలో కీలకంగా వ్యవహరించారు. గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే నగదు రికవరీకి ఎక్కువ అవకాశాలు సైబర్ మోసాలకు గురైన బాధితులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచించారు. సైబర్ మోసం జరిగిన వెంటనే, ముఖ్యంగా గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన నగదును నిలువరించే, రికవరీ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అపరిచిత లింకులను క్లిక్ చేయడం, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఇతరులకు వెల్లడించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 13(తొలి వార్త) భద్రాచలం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలానికి చెందిన కొల్లు రవి కి రూ.40,000/- మరియు నరసింహారావు పోతురాజు కి రూ.60,000/- చొప్పున మొత్తం రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కుటుంబంలో వ్యక్తి మరణిస్తే 5 లక్షల జీవిత బీమా

జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలివార్త): నవంబర్ 19 నుంచి గ్రామ పంచాయతీ, పట్టణ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఐకెజెబిపి ప్రారంభానికి జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 19వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో కూడా ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ పథకం ద్వారా కుటుంబంలో సంపాదించే వ్యక్తి లేదా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. కుటుంబ పెద్దను



కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవన భద్రతకు అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. పథకానికి సంబంధించిన ప్రత్యేక శిబిరాలు నవంబర్ 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక శిబిర కేంద్రాన్ని, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు ఒక శిబిర కేంద్రాన్ని గుర్తించాలని సూచించారు. శిబిరాల నిర్వహణకు ప్రభుత్వ, సెమీ ప్రభుత్వ భవనాలు, సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో అనువైన శిబిర కేంద్రాలను గుర్తించి, వాటి వివరాలను నవంబర్ 13వ తేదీ ఉదయం లోగా సీపీఓ కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల వివరాలను క్రోడీకరించి హైదరాబాద్‌లోని ఆర్థిక గణాంకాల సంచాలకుల కార్యాలయానికి నిర్ణీత గడువులోగా పంపించనున్నట్లు పేర్కొన్నారు.పథకం ప్రారంభానికి ముందుగా సంబంధిత శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పథకం ఉద్దేశం, ప్రయోజనాలు, అమలు విధానంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించి, అర్హులైన కుటుంబాలకు పథకం వివరాలు చేరేలా చర్యలు తీసుకోవాలని, నవంబర్ 19వ తేదీ నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రారంభోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు .

బిఆర్ఎస్ పార్టీలోకి పలు కుటుంబాలు చేరికలు



భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలివార్త): పినపాక నియోజకవర్గంలోని గుండాల మండల పరిధిలోని చీమలగూడెం, కాచనపల్లి జగ్గుతండ,గుండాల గ్రామాల నుండి సుమారు 20 కుటుంబాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక, ఈ సందర్భంగా రేగ కాంతారావు వారికి బి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మహిళ నాయకురాలు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 15న జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి

నల్లగొండలో రైతు సంఘం జాతీయ మహాసభలు-రైతులంతా తరలిరండి

ఎం.డి. జహంగీర్

చౌటుప్పల్, నవంబర్ 13 (తొలివార్త): తెలంగాణ రాష్ట్రంలో బీడు భూములకు సాగునీరు అందించే ప్రాజెక్టుల కోసం,పోడు భూములకు పట్టాలు,కౌలు రైతులకు న్యాయం చేయాలని,పంట రుణాలు,నాణ్యమైన ఎరువులు,విత్తనాల సరఫరా చేయాలని దేశవ్యాప్తంగా రైతు సమస్యలపై పోరాటం చేసి సాధించిన రైతు సంఘం జాతీయ మహాసభలు నల్లగొండలో నిర్వహించడం జరుగుతుందని,ఈ సభల సందర్భంగా ఈ నెల 15న జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దేశ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉందని అన్నారు.దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగ రక్షణ కోసం రైతు సంఘం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రద్దు కోసం



సమరశీల పోరాటం చేసి రైతు సంఘం సాధించిందని అన్నారు.ముఖ్యంగా నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను త్వరగా పూర్తి చేయాలని,డిండి ఎత్తిపోతల పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు ప్రాంతాలకు సాగునీరు అందించాలని, మూసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో ఆధునికీకరణ కోసం పలు రకాల ఆందోళనలు చేయడం జరిగిందని అన్నారు.రైతు సంఘం దేశవ్యాప్తంగా రైతుల,కార్మికుల సమస్యలపై పోరాటం చేసి సాధించిన చరిత్ర కలిగి ఉందని కొనియాడారు.ఈ తరుణంలో వీర తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు



సంఘం మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ బహిరంగ సభకు రైతులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,బండారు నరసింహ,దండా అరుణ్ కుమార్,ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు,ఊష్కాగుల శ్రీనివాస్,ఉష్కాగుల రమేష్, తోర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాసరెడ్డి,బొద్దు రాజు,ఆర్టీవో పాషా,కందగట్ల ఆనంద్,ఎండి రేష్మ, గుణమోని అయిలయ్య, కలకుంట్ల శివ,బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

వివిధ వేషధారణలో సందడి చేసిన చిన్నారులు

నెహ్రూ ఆశయాలను వివరించిన ప్రిన్సిపాల్ డా.ఉజ్జిని మంజుల

చౌటుప్పల్, నవంబర్ 13 (తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్ ఐఐటి జోన్ లో ముందస్తుగా బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.బాలలందరూ వివిధ వేషధారణలో వచ్చి అందరినీ ఆనందపరిచారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల హాజరై పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు.నవంబర్ 14న భారతదేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు.నెహ్రూ కు పిల్లలంటే అమితమైన ప్రేమ ఉండేదని,పిల్లలు ఎలా ఉండాలి, ఎలాంటి విషయాలను నేర్చుకోవాలి, సమాజంలో మంచి చెడులను ఎలా గ్రహించాలో వివిధ అంశాల గురించి ప్రిన్సిపాల్ పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కేవిబి కృష్ణారావు,ఐఐటి ఇంచార్జ్ అనుష,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ చందన,ఉపాధ్యాయినులు జ్యోతి,శిరీష, ధనలక్ష్మి,హారిక, భార్గవి,లావణ్య, సింధు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





చలో హైదరాబాద్ డిసెంబర్ 9, 2026

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం

మండల ఆదివాసి నాయకులు

బట్ట విజయ్ గాంధీ ఆధ్వర్యంలో

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 13 (తొలివార్త): బూర్గంపాడు మండల కేంద్రమైన వేపలగడ్డ గ్రామ పంచాయితీలో తుడుందెబ్బ ఇచ్చిన పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించబడింది. బుర్రల్లో నీళ్లు, అంబలి, సద్దులు కట్టుకొని, డోలీలు, విల్లంబులతో మన తరాల బ్రతుకు కోసం లక్షలాదిగా తరలిరండి. ఈ కార్యక్రమానికి మైపతి అరుణ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చలో హైదరాబాదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు, ఆదివాసి సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళ నాయకులు, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం





చేయాలని మనస్ఫూర్తిగా డిసెంబర్ 9 చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించడానికి సహకరించి నటువంటి బూర్గంపాడు మండలం ఉన్న ఆదివాసి నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అరుణ్ కుమార్ అన్నారు. గ్రామస్తులు భయంకరమైన సలిని లెక్కచేయకుండా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోసం ఎదురు చూసి అరుణ్ కుమార్ కి గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం మాజీ బట్ట విజయ్ గాంధీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్య క్రమనికి బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి విజయ్ గాంధీ, వేపలగడ్డ సర్పంచ్ బొల్లి నిరోషా, ఆదివాసి మండల అధ్యక్షులు తాటి సత్యనారాయణ, బంజర సర్పంచ్ బొర్రా సుభద్ర, ఆదివాసీ సర్పంచులు, మెండి భాస్కర్, తాటి శ్రీను, బొర్ర భద్రయ్య, కాక శ్రీను,యువత, గ్రామ ప్రజలు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మనమంతా ఐక్యంగా ముందుకు సాగుదాం!

జై ఆదివాసీ!

జల్ -- జంగల్ -- జమీన్!

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాలపై ప్రజలకు అవగాన సదస్సు

సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో





భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 13 (తొలివార్త): బూర్గంపాడు మండల కేంద్రంలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల సంపూర్ణత ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజలకు వివిధ ఆర్థిక పథకాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2026 అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆర్థిక సేవలను అందించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన (పి ఎం జె డి వై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పి ఎం జె జె బి వై), ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పీ ఎం ఎస్ బి వై), అటల్ పెన్షన్ యోజన (ఎ పి వై) తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకింగ్, బీమా, పెన్షన్ సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ ఆర్థిక పథకాల గురించి తెలుసుకొని, అర్హత మేరకు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తాటి వాణి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి వాణి, ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు మరియు బ్యాంకు సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని

కలిసిన కుల సంఘాల ప్రతినిధులు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 13 (తొలివార్త): ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని ఈరోజు వారి నివాసంలో పలువురు కుల సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలు అందజేశారు. అదేవిధంగా పలు వివాహ శుభకార్యాలు, కార్తీక వనభోజనాలకు ఆహ్వానించారు. జగద్గిరిగుట్టలో జరగనున్న 17వ సదర్ సమ్మేళన మహోత్సవం, కుత్బుల్లాపూర్ శెట్టిబలిజ కార్తీక వనభోజన మహోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు అందజేశారు.

టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కు తన సహాయ

సహకారాలు ఉంటాయి ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 13 (తొలివార్త):,ప్రతి నిధి. టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ కు తన సహాయ సహకారాలు ఉంటాయని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. గురువారం టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా సంఘం ఆధ్వర్యంలో కలిశారు. అనంతరం ఆయనను శాలువతో సత్కరించారు. తదనంతరం బాచుపల్లి సిఐ దాలినాయుడు, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండులను కలిసి శాలువాతో సత్కరించారు. వారు నూతన కమిటీ సభ్యులకు సన్మానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... నిరంతరం ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తూ సంఘాన్ని సమన్వయం చేస్తున్న విధానాన్ని అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి ఉంటుందని భరోసా ఇచ్చారు. నూతన కమిటీ మరింత ముందుకు సాగి జర్నలిస్టుల సమస్యలపై పోరాడాలని సూచించారు. నిరంతరం ప్రజాసేవలో ముందుంటున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే అక్రిడేషన్ కార్డులు అందించి ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, టిడబ్ల్యూజేఫ్ కుత్బుల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు ఏ. గోవిందరావు, పి. బ్రహ్మచారి, కోశాధికారి కొండ సంజీవకుమార్, ఉపాధ్యక్షులు మంజుల రెడ్డి,జోగు వెంకట్, ఎం.దివాకర్, కమిటీ సభ్యులు కుమార్ గౌడ్, సాయిరాజ్, ప్రవీణ్, సుస్మితరెడ్డి, శ్యామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్ ష్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కార్మిక శాఖ భవనం ముందు ధర్నా.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 13 (తొలివార్త): ప్రతి నిధి ధర్నా తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ ఁ కన్ ష్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ -ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కార్మిక శాఖ భవనం ముందు మేడ్చల్ జిల్లా కమిటీ నుండి ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షలు వెంకటేష్, భవననిర్మాణ సంఘము రాష్ట్ర అధ్యక్షలు ప్రవీణ్ కుమార్, జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసలు పాల్గొని మాట్లాడుతూ నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద మౌలిక సదుపాయలు, షెడ్లు ఏర్పాటు చేయాలని కార్మికులు సహజమరణం, ప్రమాద మరణముల క్లయిమ్స్ ప్రైవేట్ ఏజన్సిలకు అప్పచెప్పడం విరమించుకోవాలని రోజు రోజుకు మండలిలో దలారీ వ్యవస్థ పెరిగిపోతుంది అని కట్టడి చేయాలనీ జిల్లా సంఘము అధ్యక్ష కార్యదర్శులు హరినాద్ రావ్, పరమేష్ మాట్లాడుతూ జగత్ గిరిగుట్ట ప్రాంతములో భవననిర్మాణ కార్మికుల అడ్డ కు మంజూరు ఐన 150గజాల స్థలములో కార్మికుల మౌలిక సదుపాయముల భవనం ఏర్పాటులో అధికారుల నాంచుడు ధోరణి ని సంక్షేమ కమీషనర్ దృష్టికి పనులు మొదలు పెట్టకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని యచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముసలయ్య, సామెల్, యాదగిరి, రాములు, బాలాజీ, మల్లేష్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

బీర్ల ఐలయ్యపై కూసుకుంట్ల ఫైర్

కేటీఆర్ పై ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదు

రేవంత్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం కాదు..ధాన్యం కొని రైతులను ఆదుకోండి..!



మునుగోడు, నవంబర్ 13 (తొలివార్త): ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై మునుగోడు మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు.తెలంగాణ భవిష్యత్తుకు కేటీఆర్ నాయకత్వం ఎంతో అవసరమని,ఆయనను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేయడం సరికాదని స్పష్టం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో వడ్ల కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని కూసుకుంట్ల ఆవేదన వ్యక్తం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మిల్లర్లు కోర్టును ఆశ్రయించినా స్పందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం మాని,క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను తెలుసుకోవాలని బీర్ల ఇలయ్యకు సూచించారు.మాటలతో కాలక్షేపం చేయడం కాదు,వెంటనే ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన ధాన్యం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే నిలిచిపోయి,తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని,ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని కూసుకుంట్ల అన్నారు.రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని,ఇకనైనా చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు.ప్రజా సమస్యలను పక్కన పెట్టి రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని,ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆయన హితవు పలికారు.

తెలంగాణ మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన

గంగుల అంజలి యాదవ్‌కు కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 13 (తొలివార్త): ప్రతి నిధి. తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన గంగుల అంజలి యాదవ్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, తన నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి గంగుల అంజలి యాదవ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు. అలాగే, పార్టీ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అనంతరం, నల్గొండ జిల్లా మిర్యాలగూడలో గంగుల అంజలి యాదవ్ ఆధ్వర్యంలో తొలిసారిగా నిర్వహించనున్న సర్దార్ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి గారు, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

17వ వార్షిక సదర్ సమ్మేళన

మహోత్సవానికి ఘనంగా ఆహ్వానం!



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 13 (తొలివార్త):ప్రతి నిధి. సదర్ కమిటీ చైర్మన్, అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీ జే.కే. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం -- జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్‌ఈ నెల 15వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు జగద్గిరిగుట్టలో నిర్వహించనున్న 17వ వార్షిక సదర్ సమ్మేళన మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా మాజీ ఎమ్మెల్యే శ్రీ మైనంపల్లి హన్మంతరావు గారిని సదర్ కమిటీ తరఫున మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదర్ కమిటీ సభ్యులు ఆర్టిక్ యాదవ్, సింహం యాదవ్, గండి రాజు యాదవ్, బాలు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, గొల్ల పాండు యాదవ్, కుర్మయ్య యాదవ్, మోటే కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టెలిఫోన్ కాలనీలో కొత్త కిషోర్ గౌడ్ పర్యటన

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి.

ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే తమ లక్ష్యం.



మేడిపల్లి, నవంబర్ 13 (తొలివార్త): మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీవాసుల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. కాలనీలో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని, నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కొత్త కిషోర్ గౌడ్ అన్నారు. ప్రజల సమస్యల లక్ష్యంగా, కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 4.50 లక్షల మందికి

కొత్త పెన్షన్లు మంజూరు చారిత్రాత్మకం

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల





భద్రాద్రి జిల్లా నవంబర్ 13 (తొలివార్త): పాల్వంచ పట్టణం లో ఫించన్ దారులకు మంజూరు పత్రాలు పంపిణీలో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి పాల్గొన్న కొత్వాల తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం 4.50 లక్షల మంది లబ్ధిదారులకు కొత్త ఫించన్లు మంజూరు చారిత్రాత్మకం అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మండలం జగన్నాథపురంలో ఒక ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు చేయూత పెన్షన్ మంజూరు పత్రాలు పంపిణీ లో భాగంగా పాల్వంచ మండల పరిధిలోని 468 మందికి, కార్పొరేషన్ పరిధిలోని 919 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంజూరు పత్రాలు పంపిణీలో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలిసి కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరు గ్యారెంటీల్లో ఒకటైన కొత్త పెన్షన్లను మంజూరు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి చాటిందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఒకే దఫా 4.50 లక్షల మందికి చేయూత పింఛన్లు, వితంతువులు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు ఇవ్వడం దేశ చరిత్రలోనే రికార్డు అన్నారు.మంజూరు పత్రాలు అందుకున్న ప్రతి ఫించన్ దారునికి 19వ తేదీన వారి బ్యాంకు ఖాతాల్లో పైకము పడుతుందన్నారు. ప్రజలకు ఆర్థిక చేయూతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి వుండాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ మూడు గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, సర్పంచులు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నిమోనియా పై అవగాహన

డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి



నూతనకల్.. నవంబర్ 13 (తొలివార్త): నిమోనియా పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ నిమోనియా దినోత్సవం సందర్భంగా చిన్న పిల్లల తల్లిదండ్రులకు నిమోనియా వ్యాధిపై అవగాహన కల్పించి మాట్లాడుతూ చిన్న పిల్లలకు సరైన టైంలో సరైన వ్యాక్సినేషన్ వేయించాలని ఆరు నెలల చిన్నపిల్లలకు తల్లిపాలు మాత్రమే తాగించాలని వారికి సూచించారు చలికాలం చిన్న పిల్లలు నిమోనియా వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువ ఉండడంతో చిన్న పిల్లల తల్లిదండ్రులు వారి పట్ల జాగ్రత్త వహించాలని పిల్లలు ఆహారం తీసుకునే ముందు పరిశుభ్రత పాటించే విధంగా చూడాలని వారికి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ ఉపసర్పంచ్ నాగం సరితా సుధీర్ రెడ్డి చరణ్ నాయక్ రఫీ యా రహిమ నాగలక్ష్మి సరిత రజిత సంతోష రేణుక తదితరులు పాల్గొన్నారు

మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి

బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే దంపతులకు ఆహ్వానం





వలిగొండ, నవంబర్ 13 (తొలివార్త): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ ఆహ్వానించింది. ఈ మేరకు ఆలయ చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి వెంకటయ్య ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు కుటుంబ సమేతంగా బ్రహ్మోత్సవాలకు విచ్చేసి స్వామివారి కల్యాణోత్సవాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజులపాటు వైభవంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆలయ నిర్వాహకులు ఆకాంక్షించారు. ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పాలక మండలి సభ్యులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

తహసిల్దార్ శ్రీనివాస్ రావు



నూతనకల్. నవంబర్ 13 (తొలివార్త): రీ సర్వేకు రైతులు సహకరించాలని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు శుక్రవారం మండల పరిధిలోని దిర్శన పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రి సర్వే ను వారు పరిశీలించి మాట్లాడుతూ సర్వే సమయంలో రైతుల తమ భూముల వద్ద అందుబాటులో ఉండి తమ ఆధీనంలో ఉన్న భూమి హద్దులు చూపించాలని కోరారు మండలంలో గుండ్ల సింగారం మేడిగూడ రీ సర్వే పూర్తి అయినదని భూభారతి చట్టం ప్రకారం రికార్డులను సవరించవలసి ఉన్నదని తెలిపారు అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు మండలంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని అందులో దాదాపు 40 శాతం వరకు ధాన్యపు రాశులు వచ్చినదని ఐకెపి సిబ్బంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా కొనుగోలుకు సిద్ధం చేయాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గుర్రంపోడు మండలంలో వాల్టా చట్టానికి తూట్లు !!

ఎలినో ప్రభావం, ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా

ఇష్టానుసారంగా బోర్లా తవ్వకాలు

అనుమతులు నిల్..... తవ్వకాలు ఫుల్....!!

అనుమతులు లేకుండా బోర్లు వేస్తే సీజ్ చేస్తాం

గుర్రంపోడు ఎమ్మార్వో

గుర్రంపోడు నవంబర్ 13 (తొలివార్త):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముమ్మందు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో, మరోవైపు ఏలేనోవో ప్రభావంతో ముందస్తు చర్యలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన బోర్ల తవ్వకాన్ని ప్రభుత్వం నిషేధించింది. ఈ క్రమంలో సంబంధిత శాఖ అధికారులకు ప్రత్యేక జీవతో స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. మండల పరిధిలోని ఎమ్మార్వోలకు ప్రత్యేకమైనటువంటి ఆదేశాలను జారీ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో పూర్తిస్థాయిలో అమల్లోకి ఉండే విధంగా అధికారులు



ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అర్ధరాత్రి సమయంలో అధికారులకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా బోర్లు వేయడం పరిపాటిగా మారింది. ఈ మేరకు గురువారం గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం గ్రామ రెవిన్యూ పరిధిలోని శ్రీ కుంచెర్ల వెంకమ్మ దేవాలయం వెనుక భాగంలో అక్రమంగా, తెలంగాణ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎల్ నినో నీటి ఎద్దడి ప్రభావిత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అనుమతులు లేకుండా పగలు, రాత్రి అనే తేడా లేని సమయాల్లో బోరు వేయడంపై గ్రామంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. బోర్లు తవ్వడం ఓకే అయితే గుట్టు చప్పుడు కాకుండా మోటర్లు బిగించి ప్రభుత్వానికే సవాలు విసిరారు.కట్ట వెంకటేశం అనే రైతు రాత్రి కి రాత్రి బోరు వేసి ఉదయం లోపలే గుట్టు చప్పుడు కాకుండా బోరు బిగించడం విస్మయానికి గురిచేస్తుంది. ఈ అంశం గ్రామంలో విస్తృతంగా చర్చ జరగడంతో మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేయడంపై గ్రామస్తులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు.

అనుమతులు లేకుండా బోర్లు వేస్తే సీజ్ చేస్తాం: గుర్రంపోడు ఎమ్మార్వో

పిట్టలగూడెం గ్రామ రెవెన్యూ పరిధిలోని అక్రమ బోర్ తవ్వకాలపై తమకు సమాచారం అందిందని మండల ఎమ్మార్వో స్పష్టం చేశారు. ఈ అంశంపై పూర్తి స్థాయిలో విచారించి అక్రమంగా వేసిన బోర్లను సీజ్ చేస్తామని ఆమె హెచ్చరించారు.

ప్రతి గ్రామ పంచాయతీని బాలల స్నేహపూర్వక గ్రామంగా తీర్చిదిద్దాలి

గ్రామసభల్లో బాలల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించాలి

గ్రామాభివృద్ధిలో పిల్లలను భాగస్వాములను చేయాలి

కొడారి వెంకటేష్, ఆవుల వినోద్ కుమార్

వలిగొండ, నవంబర్ 13 (తొలివార్త): యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీని బాలల స్నేహపూర్వక గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమష్టిగా కృషి చేయాలని జవహర్ బాల్ మంచ్ జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఆవుల వినోద్ కుమార్ కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, వారి సమగ్ర అభివృద్ధికి గ్రామస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత తొలి ప్రధాని, బాలల ప్రియుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో బాలల గ్రామసభలు నిర్వహించి, పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలనే నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు తమ సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించే అవకాశం కల్పించడంతో పాటు, గ్రామాభివృద్ధి ప్రణాళికల్లో వారిని భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో బాలకార్మికులు, బాల్యవివాహాలు, మధ్యలోనే చదువు మానేసిన పిల్లలు, అనాథ బాలలు, ఒంటరి తల్లిదండ్రుల సంరక్షణలో



పెరుగుతున్న పిల్లలను గుర్తించి, వారికి గ్రామ పంచాయతీ ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ముఖ్యంగా పేదరికం, కుటుంబ సమస్యలు, ఇతర కారణాలతో విద్యకు దూరమవుతున్న బాలలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో పిల్లలపై ఎలాంటి శారీరక, మానసిక వేధింపులు, హింస చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణ, ఆటపాటలకు తగిన అవకాశాలు కల్పించినప్పుడే బాలల స్నేహపూర్వక గ్రామాలు సాధ్యమవుతాయని వారు పేర్కొన్నారు. గ్రామసభల్లో బాలల అభిప్రాయాలకు



ప్రాధాన్యతనిస్తూ, వారి సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలని, బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కొడారి వెంకటేష్, ఆవుల వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష్యం

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవంబర్ 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నమోదు ప్రక్రియ

ప్రారంభం -- ప్రతి కుటుంబానికి పథకం వర్తింపు

నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి 15

నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు

చేయాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

రంగారెడ్డి జిల్లా నవంబర్ 13 (తొలివార్త): రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ పథకం ద్వారా కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా తెలంగాణలో నివసించే ప్రతి కుటుంబానికి జీవిత బీమా భద్రత కల్పించనున్నట్లు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించే వినూత్న కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపడుతోందన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం లేదా దురదృష్టకర సంఘటన జరిగితే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించాలనే మానవీయ లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించినట్లు వివరించారు. మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే రోజు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. నవంబర్ 14 నుంచి పథకంపై విస్తృత ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఒక వ్యక్తిని బీమా పొందే ప్రధాన లబ్ధిదారునిగా ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కుటుంబ సభ్యులు తమ ఇష్టానుసారం ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలు గా ఎంపిక చేసుకోవచ్చని, బీమా మొత్తాన్ని ఒకే నామినీ కి లేదా పలువురు నామినీ లకు నిర్దేశిత వాటాల ప్రకారం కేటాయించుకునే వెసులుబాటు ఉంటుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీపెక్ సర్వే ద్వారా సేకరించిన కుటుంబ



వివరాలతో పాటు పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్న రేషన్ కార్డుల సమాచారాన్ని వినియోగించి నమోదు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలు కూడా ఈ పథకానికి అర్హులేనని, అటువంటి కుటుంబాల వివరాలను ప్రత్యేక భౌతిక దరఖాస్తుల ద్వారా సేకరించాలని సూచించారు. నవంబర్ 19 నుంచి గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బీమా పొందే వ్యక్తి దరఖాస్తు పై తప్పనిసరిగా సంతకం చేయాల్సి ఉంటుందని, దరఖాస్తులో నమోదు చేసిన వివరాలు, నామినీల పేర్లు, వారికి కేటాయించిన బీమా వాటాలను సంబంధిత వ్యక్తికి పూర్తిగా వివరించిన తర్వాతే సంతకం తీసుకోవాలని స్పష్టం చేశారు. పథకం నిబంధనలు, నామినీ వివరాలపై ప్రతి కుటుంబానికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు.

నమోదు ప్రక్రియను పారదర్శకంగా, డిజిటల్ విధానంలో చేపట్టాలి: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ నవంబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడంతో పాటు బీమా పొందే ప్రధాన లబ్ధిదారుని వివరాలను తప్పనిసరిగా సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. ఆధార్, బ్యాంకు ఖాతా తదితర అవసరమైన వివరాలను ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రభుత్వ డేటాబేస్‌ల ద్వారా సేకరించి నమోదు ప్రక్రియను సులభతరం చేయాలని తెలిపారు. నవంబర్ 19 నుంచి తదుపరి 15 నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక శిబిరాల ద్వారా నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ శాఖ, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన సంఖ్యలో నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి గ్రామం, పట్టణ వార్డు, మున్సిపల్ డివిజన్ పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నవంబర్ 17, 18 తేదీల్లో అన్ని గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, నమోదు శిబిరాల నిర్వహణ ప్రదేశం, సమయం గురించి ముందుగానే ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఇంటికీ పథకానికి సంబంధించిన సమాచారం చేరేలా ప్రచార కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకం ప్రయోజనం అందేలా జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కిరణ్మయి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) సౌమ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తంగడపల్లిలో కాంగ్రెస్ వార్డు అధ్యక్షుల ఎన్నిక

4,15వ వార్డులకు అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

పోతంశెట్టి భాస్కర్,ఊదరి సురేష్ లకు ఏకగ్రీవంగా అవకాశం

చౌటుప్పల్,నవంబర్ 13(తొలివార్త): చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీ ఎన్నిక నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 4,15వ వార్డులకు నూతన అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.4వ వార్డుకు పోతంశెట్టి భాస్కర్,15వ వార్డుకు ఊదరి సురేష్ లను అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు,క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ పట్టునకు నూతన కమిటీల సారథులు పాటుపడాలని అన్నారు.పనిచేసే సామర్థ్యం ఉన్న వారికే పార్టీ బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు.కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగుదాల రమేష్



గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,డీసీసీ కార్యదర్శి బత్తుల లింగస్వామి గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ రావుల స్వామి,వార్డుల ఇన్‌చార్జిలు అంతటి విజయలక్ష్మి బాలరాజు,ఇప్ప వెంకటేష్,ఎర్రగోని లింగస్వామి, సామకూర యాదయ్య,వర్కాల వెంకట కుమార్,తదితరులు పాల్గొన్నారు.

అమరావతి ఓఆర్ఆర్‌లో కీలక పరిణామం రెండు ప్యాకేజీలుగానే నిర్మాణం

అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌ను నాలుగు ప్యాకేజీలుగా నిర్మించేలా ఇప్పటికే టెండర్లు పిలవగా, దాని స్థానంలో రెండు ప్యాకేజీల్లో నిర్మించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.రాజధాని అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ప్రాజెక్ట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. దీనిని నాలుగు ప్యాకేజీలుగా నిర్మించేలా ఇప్పటికే టెండర్లు పిలవగా, దాని స్థానంలో రెండు ప్యాకేజీల్లో నిర్మించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. తాజాగా ఇచ్చిన క్లియరెన్స్‌తో అధికారులు టెండర్లలో మార్పులు చేయనున్నారు.రాజధాని అమరావతితోపాటు, విజయవాడ, గుంటూరు నగరాల చుట్టూ నిర్మిస్తున్న అవుటర్ రింగ్‌రోడ్డును నాలుగు ప్యాకేజీల నుంచి రెండు ప్యాకేజీలుగా నిర్మించాలని కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు ప్రాజెక్టుకు కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య మదింపు కమిటీ ఆమోదం తెలిపింది. అయితే ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్‌తో కూడిన 189.93 కిలోమీటర్ల అమరావతి నారాకోడూరు సమీపం నుంచి గుంటూరు శివారు బుడంపాడు వరకు 5.2 కిలోమీటర్ల మేర నాలుగు వరుసలతో అనుసంధాన రహదారి కలిపి మొత్తం 195.13 కిలోమీటర్లకు అక్టోబర్ 2న టెండర్లు పిలిచింది. ప్రాజెక్ట్‌ను 4ప్యాకేజీలుగా



విభజించి బిడ్లు ఆహ్వానించింది. ఇప్పుడు మొత్తం ప్రాజెక్ట్‌ను రెండు ప్యాకేజీలుగానే నిర్మించేలా టెండర్లలో మార్పులు చేయను న్నారు.కంచికచర్ల వద్ద మొదలు : మచిలీపట్నం-విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వద్ద అమరావతి మొదలవుతుంది. అక్కడి నుంచి కృష్ణా జిల్లా కంకిపాడు మండలం చలివేంద్రపాలెం సమీపంలో 65ను మళ్లీ క్రాస్ చేస్తుంది. అక్కడ వరకు 86 కిలోమీటర్లు ఉంటుంది. ఇదంతా ఒక ప్యాకేజీగా ఉండనుంది. మిగిలిన 109.13 కిలోమీటర్లు మరో ప్యాకేజీగా ఉంటుంది. రెండో ప్యాకేజీలోనే కృష్ణా నదిపై రెండుచోట్ల కీలక వంతెనలు రానున్నాయి. ఇప్పటికే నాలుగు ప్యాకేజీలుగా పిలిచిన టెండర్లకు గడువు ఈనెల 18తో ముగియనుంది. తాజా పరిణా మంతో టెండర్ల గడువు పెంచడంతోపాటు, నాలుగు ప్యాకేజీలకు బదులు, రెండు ప్యాకేజీలుగా సవరిస్తూ టెండరు నోటిఫికేషన్‌లో మార్పు చేయనున్నారు.దీూ పద్దతిలో నిర్మాణం : అమరావతి నిర్మాణాన్ని ఇప్పటి వరకు హైబ్రీడ్ యాన్యుటీ మోడ్-హ్యామ్ విధానంలో నిర్మించాలని భావించారు. కానీ ఇప్పుడు దీూ పద్దతిలో చేపట్టనున్నారు. ఒక్కో ప్యాకేజీ దక్కించుకున్న గుత్తేదారు సంస్థ సొంత నిధులతో ను నిర్మించి నిర్దిష్ట కాలపరిమితి వరకు నిర్వహించాల్సి ఉంటుంది. ఇలా 15 నుంచి 20 ఏళ్ల వరకు టోల్ వసూలు చేసుకొని, తీసుకుంటుంది.ఆ తర్వాత ప్రాజెక్ట్‌ను కు అప్పగిస్తుంది. అయితే విధానంలో రెండు రకాలు ఉంటాయి. టోల్ వసూలు ద్వారా మాత్రమే గుత్తేదారు వెచ్చించిన మొత్తం రాబట్టుకోవడం, ఒకవేళ నిర్దేశిత మొత్తం టోల్ ద్వారా వసూలు కాకపోతే అందులో తగ్గిన మొత్తాన్ని కేంద్రం ఏటా గుత్తేదారుకు చెల్లించడం వంటివి ఉంటాయి. ఇందులో ఏది అమలు చేయాలనేది కేంద్ర కేబినెట్ నిర్ణయిస్తుంది. ఇది కూడా పూర్తయితే ఓవైపు భూసేకరణ, మరోవైపు టెండర్ల ప్రక్రియ వేగంగా జరిగేందుకు వీలుంటుంది.

మేనకోడలి పెళ్లి చెడకొట్టేందుకు పన్నాగం 6 సెల్‌ఫోన్లతో వరుడికి మెసేజ్‌లు

మేనకోడలి వివాహాన్ని చెడకొట్టేందుకు ఒక యువకుడు దారుణానికి తెగబడ్డాడు. 6 మొబైల్ ఫోన్‌లను మార్చి పెళ్లికుమారుడికి పెళ్లి కుమార్తె గురించి తప్పుడు సందేశాలు పంపాడు మేనకోడలి వివాహాన్ని చెడకొట్టేందుకు ఒక యువకుడు దారుణానికి తెగబడ్డాడు. అతను ఆరు మొబైల్ ఫోన్‌లను మార్చి పెళ్లికుమారుడికి ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌ల ద్వారా పెళ్లి కుమార్తె గురించి తప్పుడు సందేశాలు పంపాడు. దీనిపై సైబర్ క్రైం పోలీసులు రంగంలోకి దిగారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టి మూడు నెలల పాటు నిందితుడి కోసం గాలించారు. నాలుగు జిల్లాల్లో తనిఖీలు చేసి, ఎట్టకేలకు నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకు న్నారు. ఎంతటి సాంకేతిక పరిజ్ఞానం, ఎన్ని తెలివితేటలున్నా చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఈ కేసు ఒక ఉదాహరణ అని పోలీసులు వెల్లడించారు.విజయవాడకు చెందిన ఒక యువతికి వివాహం నిశ్చయమైంది. ఆ తర్వాత కొద్ది రోజులకు పెళ్లి కుమారుడి ఫోన్‌కి యువతి గురించి తప్పుడు సందేశాలు వచ్చాయి. దీనిపై యువతి కుటుంబసభ్యులు విజయవాడ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. కేసు దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైం పోలీసులు పెళ్లికుమారుడికి వచ్చిన సందేశాలు, వాటికి సంబంధించి మొబైల్ ఫోన్‌ల ఐఎంఈఐ నంబర్ల గురించి ఆరా తీశారు. మొత్తం 6 వేర్వేరు ఫోన్ల నుంచి మేసేజ్‌లు వచ్చినట్లు తెలుసుకుని వాటి యజమానుల గురించి ఆరా తీశారు.తీగ లాగితే డొంక కదిలింది: 6 సెల్‌ఫోన్లు వాడు తున్న యజమానులను పోలీసులు పిలిపించారు. వారు తణుకు, మచిలీపట్నం, కంకిపాడు, దాములూరు, విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన వారు కావడంతో వారిని విచారించారు. అయితే ఆ ఆరుగురికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో, పోలీసు లు విచార ణను మరో కోణంలో ప్రారంభించారు. ఈ ఆరు మొబైల్ ఫోన్లు ఎక్కడ కొనుగోలు చేశారో ఆరా తీయగా, విజయవాడ ఎన్టీఆర్ కాంప్లెక్సు పేరు వెలుగులోకి వచ్చింది. అక్కడ ఒకే దుకాణం నుంచి ఫోన్లు కొన్నట్లు గుర్తించి దుకాణదారుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు గుట్టు రట్టయింది.సిమ్‌లు కొనుగోలు చేసి: ఎన్టీఆర్ కాంప్లెక్సులో మొబైల్ ఫోన్‌లు, సిమ్ కార్డులు విక్రయించిన యువకుడి స్నేహితుడే ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తిం చారు. యువకుడు తన మేనకోడలు వివాహం చెడకొట్టేందుకు నిర్ణయించుకుని పక్కాగా ప్లాన్ చేశాడు. ముందుగా 4 జీ మెయిల్స్



క్రియేట్ చేసుకుని, 5 సిమ్‌లు కొనుగోలు చేసి ఆ తర్వాత విశాఖ పట్నం నుంచి విజయవాడకు వచ్చాడు. ఎన్టీఆర్ కాంప్లెక్సులోని తన స్నేహితుడి వద్ద సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్‌ను తీసుకుని, దాని ద్వారా మేసేజ్‌లు పెట్టాడు. ఇలా ఒకదాని తరువాత మరొకటి చొప్పున మొత్తం 6 సెల్‌ఫోన్లను దీని కోసం ఉపయోగించాడు. పోలీసులు ఒక్కో లింక్‌ను విడదీసుకుంటూ చివరకు నిందితుడిని గుర్తించారు. అతనికి సహకరించిన స్నేహితుడిని అరెస్టు చేశారు.

హైదరాబాద్‌కు కొత్త బాస్ నగరానికి సుపరిచితుడైన మహేశ్ భగవత్ ప్రస్థానం మీకు తెలుసా

భాగ్యనగరానికి కొత్త కొత్వాల్ నియమితులయ్యారు. నగర సీపీ వీసీ సజ్జనార్‌ను బదిలీ చేసిన ప్రభుత్వం, ఆయన స్థానంలో మహేశ్ భగవత్‌ను హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమించింది .హైదరాబాద్ నగరానికి కొత్త కొత్వాల్‌గా డాక్టర్ మహేశ్ మురళీధర్ భగవత్ నియమితులయ్యారు. నగర పోలీసింగ్‌పై మంచి అవగాహన, శాంతి భద్రతల పరిరక్షణలో సుదీర్ఘ అనుభవం, మానవ అక్రమ రవాణా నిరోధంలో అంతర్జాతీయ గుర్తింపు. ఇలాంటి ప్రత్యేకతలు కలిగిన 1995 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఇప్పుడు భాగ్యనగర పోలీస్ బాస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసింగ్‌లో కీలక బాధ్యతలు నిర్వహించిన మహేశ్ భగవత్, ఇప్పుడు నగర పోలీస్ వ్యవస్థకు నాయకత్వం వహించనున్నారు.

గతంలో నిర్వర్తించిన బాధ్యతలు

మహేశ్ భగవత్‌కు రాజధాని పోలీసింగ్‌పై విశేష అనుభవం ఉంది. గతంలో హైదరాబాద్ నగరంలోని వివిధ జోన్లలో డీసీపీగా పని చేశారు. సున్నితమైన సౌత్‌జోన్ బాధ్యతలు కూడా నిర్వహించారు. ఆదిలాబాద్, కడప, గుంటూరు, ఖమ్మం, నల్గొండ జిల్లాల ఎస్పీగా పనిచేశారు. సైబరాబాద్‌లో డీసీపీగా, అంతర్గత భద్రత విభాగం ఐజీగా బాధ్యతలు నిర్వర్తించారు.2016లో ఏర్పాటైన రాచకొండ కమిషనరేట్‌కు తొలి పోలీస్ కమిషనర్‌గా నియమితులై సుమారు ఆరున్నరేళ్ల పాటు సేవలందించారు. 2022లో సీఐడీ అదనపు డీజీగా బాధ్యతలు చేపట్టారు. ఈ సమయంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ వ్యవస్థలో తెలంగాణను భాగస్వామ్యం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2024 జులై 10 నుంచి రాష్ట్ర డీజీపీ లా అండ్ ఆర్డర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



ఇప్పుడు అత్యంత కీలకమైన హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ప్రభుత్వం నియమించింది.

అక్రమ రవాణా నిరోధంలో కీలక పాత్ర

పోలీస్ అధికారిగా నేర నియంత్రణతో పాటు సామాజిక బాధ్యతలోనూ మహేశ్ భగవత్ తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా మానవ అక్రమ రవాణా నిరోధంలో ఆయన సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. 2004 నుంచి 2022 మధ్య 2 వేలకు పైగా మహిళలు, చిన్నారులను అక్రమ రవాణా ముఠాల చెర నుంచి రక్షించారు. సుమారు 200 వ్యభిచార కేంద్రాలను మూసివేయించారు. ఇటుక బట్టీలు, ప్రమాదకర పరిశ్రమల్లో పని చేస్తున్న సుమారు 7 వేల మంది బాల, వెట్టి కార్మికులకు విముక్తి కల్పించడంలో కీలకంగా వ్యవహరించారు.

పలు అవార్డులు సొంతం

ఆదిలాబాద్‌లో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టిన 'పోలీస్ మీకోసం' కార్యక్రమానికి 2004లో అమెరికా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ చీఫ్స్ ఆఫ్ పోలీస్ నుంచి అవార్డు అందుకున్నారు. నల్గొండలో మానవ అక్రమ రవాణా బాధితుల రక్షణ, పునరావాసం కోసం చేపట్టిన 'ఆసరా' కార్యక్రమానికి 2006లో అంతర్జాతీయ అవార్డులు లభించాయి. 2017లో అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించిన 'ట్రాఫికింగ్ ఇన్ పర్సన్స్ రిపోర్ట్ హీరో' అవార్డును అందుకున్నారు. 2025లో డీవై పాటిల్ విద్యాపీఠ్ గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. రాష్ట్రపతి గ్యాలంట్రీ పోలీస్ మెడల్, మెరిటోరియస్ సర్వీస్ మెడల్, విశిష్ట సేవా పతకం సహా పలు పురస్కారాలు ఆయన సేవలకు నిదర్శనం.

యువతకు ఆదర్శంగా

మరోవైపు సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు మార్గదర్శకుడిగానూ మహేశ్ భగవత్ ప్రత్యేక గుర్తింపు పొందారు. గత పదేళ్లలో ఆయన ఆధ్వర్యంలో ఇచ్చిన ఇంటర్వ్యూ శిక్షణతో రెండు వేల మందికి పైగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఇతర కేంద్ర సర్వీసులకు ఎంపికయ్యారు. ఇషితా కిషోర్, దొనూరు అనన్య రెడ్డి, హర్షిత గోయల్ వంటి యూపీఎస్సీ టాపర్లకు కూడా మార్గదర్శకత్వం అందించారు.మానవ అక్రమ రవాణా నిరోధంపై 8 పుస్తకాల రూపకల్పనలో భాగస్వాములయ్యారు. జాతీయ పోలీస్ అకాడమీతో పాటు వివిధ రాష్ట్రాల్లో పోలీస్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఒకవైపు నేరాల నియంత్రణ, మరోవైపు సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసింగ్‌లో మార్పులు, అలాగే బాధితుల రక్షణ, యువతకు మార్గదర్శనం. ఇలా విభిన్న రంగాల్లో అనుభవం ఉన్న మహేశ్ భగవత్‌కు ఇప్పుడు హైదరాబాద్ నగర పోలీస్ పగ్గాలు అప్పగించారు.

రూ.3.50 లక్షలకే ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్.. తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రక్రియ

తెలంగాణలోని ఐదు ప్రధాన పట్టణాల్లో 2,400 ఇందిరమ్మ ఫ్లాట్ల నిర్మాణం

రూ.5 లక్షల ప్రభుత్వ సబ్సిడీతో కేవలం రూ.3.50 లక్షలకే 512 చదరపు అడుగుల ఫ్లాట్

డిసెంబర్ 5 వరకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం

వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉన్నవారికే దరఖాస్తు చేసుకునే అర్హత

లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని హౌసింగ్ బోర్డు స్పష్టీకరణ

తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదలకు తీపి కబురు అందించింది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న ఐదు ప్రధాన నగరాల్లో 'ఇందిరమ్మ ఇండ్లు టవర్స్' పథకం కింద మొదటి విడతలో 2,400 ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు డిమాండ్ సర్వే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పథకం ద్వారా ఒక్కో అర్హత కలిగిన కుటుంబానికి రూ.5 లక్షల సబ్సిడీతో పాటు ఉచితంగా స్థలాన్ని సమకూరుస్తున్నారు. లబ్ధిదారుడి వాటాగా కేవలం రూ.3.50 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.ఈ పథకం కింద నిజామాబాద్ (నాగారం - ఆర్‌జీకే కాలనీ), వరంగల్ (గొర్రెకుంట), హనుమకొండ (మడికొండ), నల్గొండ (మామిళ్లగూడ), మహబూబ్‌నగర్ (బండమీదిపల్లి)లలో ఒక్కో ప్రాంతంలో 480 చొప్పున ఫ్లాట్లను నిర్మించనున్నారు. 5 లేదా అంతకంటే ఎక్కువ అంతస్తుల్లో నిర్మించే ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రబుల్ విస్తీర్ణం 512 చదరపు అడుగులుగా ఉంటుంది.కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించని వారు, సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి సొంతిల్లు లేదా నివాస స్థలం లేని స్థానికులు మాత్రమే ఈ పథకానికి అర్హులు. లబ్ధిదారుడి వాటా అయిన రూ.3.50 లక్షలను నాలుగు విడతల్లో చెల్లించవచ్చు. తాత్కాలిక కేటాయింపు సమయంలో రూ.1 లక్ష, ఆర్సీసీ నిర్మాణం పూర్తయ్యాక రూ.1 లక్ష, ఫినిషింగ్ దశలో రూ.1 లక్ష, ఫ్లాట్ అప్పగించే సమయంలో మిగిలిన రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం బ్యాంక్ రుణాలు పొందే



వెసులుబాటు కూడా కల్పించారు. ఫ్లాట్ కేటాయించిన తర్వాత 10 ఏళ్ల వరకు దానిని విక్రయించడం కానీ, అద్దెకు ఇవ్వడం కానీ చేయకూడదు.అర్హత కలిగిన లబ్ధిదారులు రూ.100 దరఖాస్తు రుసుము, రూ.10,000 ఈఎండీ డిపాజిట్ చెల్లించి మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఫ్లాట్ రానివారికి ఈ ఈఎండీ మొత్తాన్ని వెనక్కి ఇచ్చేస్తారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం లక్కీ డ్రా (లాటరీ), క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా తుది కేటాయింపులు చేపడతారు. దరఖాస్తుల సమర్పణకు డిసెంబర్ 5, 2026 చివరి తేదీ. పూర్తి వివరాలు, సందేహాల కోసం హౌసింగ్ బోర్డు హెల్ప్‌లైన్ నంబర్ 040-24603572 లేదా అధికారిక వెబ్‌సైట్ ను సంప్రదించవచ్చు.

హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా.. 7 కేఎఫ్‌సీ, 2 డొమినోస్ ఔట్‌లెట్ల లైసెన్సులు రద్దు!

తనిఖీల్లో అపరిశుభ్రత, బొద్దింకలు, ఎలుకల వ్యర్థాలు గుర్తింపు

వాడిన నూనెను శుద్ధి చేసేందుకు ప్రమాదకర రసాయనాల వినియోగం

స్విగ్గీ, జొమాటోల నుంచి ఈ ఔట్‌లెట్లను తొలగించాలని ఆదేశాలు

నగరవ్యాప్తంగా 26 ఔట్‌లెట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

హైదరాబాద్‌లోని పలు ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలపై 'తెలంగాణ స్టేట్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్' అధికారులు కొరడా ఝుళిపించారు. అపరిశుభ్రత, నాణ్యతా లోపాలు తీవ్రస్థాయిలో ఉన్నాయని తేల్చిన అధికారులు.. నగరంలోని ఏడు కేఎఫ్‌సీ, రెండు డొమినోస్ పిజ్జా ఔట్‌లెట్ల ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) లైసెన్సులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నిన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 13 బృందాలు నగరవ్యాప్తంగా ఈ రెండు సంస్థలకు చెందిన 26 ఔట్‌లెట్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించాయి.ఈ తనిఖీల్లో అధికారులు షాకింగ్ విషయాలను గుర్తించారు. వంటగదులు, స్టోరేజ్ ఏరియాల్లో బొద్దింకలు, ఈగలు విపరీతంగా ఉండటం, ఎలుకల వ్యర్థాలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, గోడలపై ఫంగస్, జిడ్డు పట్టిన వంటసామగ్రి, పరికరాలు, దుర్వాసన వంటి పలు తీవ్రమైన లోపాలను కనుగొన్నారు. ముఖ్యంగా వాడిన వంట నూనెను మళ్లీ వినియోగించేందుకు దాన్ని శుద్ధి చేయడానికి 'సింథటిక్ మెగ్నీషియం సిలికేట్' అనే రసాయనాన్ని అక్రమంగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా సుమారు 52 కిలోల ఈ రసాయనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కల్తీ జరిగిందనే అనుమానంతో 20 ఆహార నమూనాలను



సేకరించి ల్యాబ్‌కు వంపారు. లైసెన్సులు రద్దయిన వాటిలో మదీనగూడ-మియాపూర్, సింధి కాలనీ, చార్మినార్, మూసారాంబాగ్, బంజారా హిల్స్, హైటెక్ సిటీలోని శిల్పకళా వేదిక, మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్‌లోని కేఎఫ్‌సీ శాఖలు ఉన్నాయి. అలాగే, కొండాపూర్‌లోని శరత్ సిటీ మాల్, మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్‌లోని డొమినోస్ ఔట్‌లెట్ల లైసెన్సులను కూడా సస్పెండ్ చేశారు. ఈ ఔట్‌లెట్లను తక్షణమే మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. లైసెన్సులు పునరుద్ధరించే వరకు ఈ తొమ్మిది ఔట్‌లెట్ల వివరాలను స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని కూడా అధికారులు కోరనున్నారు.ఇవి కాకుండా, మరో ఎనిమిది ఔట్‌లెట్లకు (నాలుగు కేఎఫ్‌సీ, నాలుగు డొమినోస్) ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడిన మరో ఐదు ఔట్‌లెట్లకు షోకాజ్ నోటీసులు పంపి, జరిమానాలతో సహా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

మృత్యువు రూపంలో దూసుకొచ్చిన లారీ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల దుర్మరణం



బాపట్ల జిల్లాలో ముగ్గురు వ్యక్తులతో వెళ్తున్న మోటార్ సైకిల్ ముందున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు.చెన్నై - కోల్‌దీ కత్తా జాతీయ రహదారిపై గురవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన బాపట్ల జిల్లా మార్టూరు మండలం ఇసుకదర్శి సమీపంలో చోటుచేసుకుంది.పోలీసులు హైవే సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం దొనకొండ మండలం ఒద్దిపాడుకు చెందిన శ్రీరామ్ పేతురు (26), పుల్లలచెరువు మండలం ఐ.టి. వరం గ్రామానికి చెందిన మందా సాల్మన్ (20), నెహేమియా అనే ముగ్గురు యువకులు ఒంగోలులో జరిగిన తమ బంధువుల శుభకార్యానికి హాజరయ్యారు. అక్కడి నుంచి తిరిగి ఒకే ద్విచక్ర వాహనంపై గుంటూరు బయలుదేరారు. అర్ధరాత్రి సుమారు 12:30 గంటల సమయంలో మార్టూరు మండలం ఇసుకదర్శి వద్ద కొత్తగా నిర్మిస్తున్న జొన్నతాళి ఫ్లైఓవర్ సమీపంలోని సర్వీస్ రోడ్డు డైవర్షన్ పాయింట్ వద్దకు వీరు చేరుకున్నారు. ఈ క్రమంలో ముందు వెళ్తున్న లారీని వీరి బైక్ అదుపుతప్పి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే స్పందించి, 108 అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే శ్రీరామ్ పేతురు, మందా సాల్మన్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన నెహేమియాకు ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై మార్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణలో గిగ్ వర్కర్ల భారీ ర్యాలీ.. హాజరుకానున్న రాహుల్ గాంధీ!

రేపు హైదరాబాద్‌లో గిగ్ వర్కర్ల భారీ ర్యాలీ

సామాజిక భద్రత, కార్మిక హక్కుల సాధన ప్రధాన డిమాండ్

నిరసన ప్రదర్శనకు హాజరుకావాలని రాహుల్ గాంధీకి ఆహ్వానం

శిల్పకళా వేదిక నుంచి హెచ్ఐసీసీ వరకు ర్యాలీ నిర్వహణకు ఏర్పాట్లు



సామాజిక భద్రత, కార్మిక హక్కులు, సంక్షేమ చర్యలను డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు భారీ ర్యాలీకి పిలుపునిచ్చారు. రేపు ఈ మహా ప్రదర్శనను నిర్వహించనున్నట్లు 'తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్' (టీజీపీడబ్ల్యూయూ) ప్రకటించింది. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఆహ్వానించినట్లు యూనియన్ ప్రతినిధి షేక్ సలావుద్దీన్ తెలిపారు.ఈ ర్యాలీ శిల్పకళా వేదిక నుంచి ప్రారంభమై 'హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్' (హెచ్ఐసీసీ)/హైటెక్స్ ప్రాంతం వరకు కొనసాగనుంది. గిగ్ కార్మికుల పక్షాన, ముఖ్యంగా 2023లో జరిగిన భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అందించిన మద్దతుకు యూనియన్ కృతజ్ఞతలు తెలిపింది. ఈ నేపథ్యంలోనే తమ పోరాటానికి సంఘీభావం తెలపాలని ఆయన్ను కోరినట్లు పేర్కొంది.తెలంగాణ ప్రభుత్వం ఇటీవలే ఆమోదించిన 'తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యాక్ట్-2026' నేపథ్యంలో ఈ ర్యాలీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఈ కొత్త చట్టం ద్వారా గిగ్ కార్మికులందరినీ తప్పనిసరిగా నమోదు చేసుకోవడం, వారికి సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించడం, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం వంటి అంశాలకు చట్టపరమైన హామీ లభించింది.ప్రభుత్వం ఇప్పటికే ఈ చట్టం అమలు కోసం నియమాలను రూపొందించిందని, సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోందని యూనియన్ తెలిపింది. అంతేకాకుండా, కార్మికుల నమోదు మరియు ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రత్యేకంగా ఒక యాప్‌ను కూడా ప్రారంభించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో, చట్టం ద్వారా లభించిన హక్కులను పూర్తిగా, మెరుగైన పద్ధతిలో అమలు చేయాలని కోరుతూ రవాణా, డెలివరీ, ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో పనిచేస్తున్న కార్మికులు ఈ ర్యాలీ ద్వారా తమ గళాన్ని వినిపించనున్నారు.

మహిళా కమిషన్ ఎదుట హాజరైన మల్లారెడ్డి విద్యాసంస్థల వైస్ చైర్మన్ ప్రీతిరెడ్డి




మల్లారెడ్డి విద్యాసంస్థల వైస్ చైర్మన్, మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదను కలిశారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో మహిళా కమిషన్ లేవనెత్తిన సందేహాలు, ప్రశ్నలకు వివరణ ఇచ్చేందుకు ఆమె కమిషన్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా కమిషన్ అడిగిన పలు అంశాలపై ఆమె సుదీర్ఘంగా సమాధానాలు ఇచ్చారు.భేటీ అనంతరం ప్రీతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. విద్యాసంస్థల వైస్ చైర్మన్ హోదాలో కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకూ పూర్తిస్థాయిలో వివరణ ఇచ్చినట్లు తెలిపారు. కాలేజీలలో సినీ ఈవెంట్ల నిర్వహణపై వస్తున్న వార్తలపై ఆమె స్పష్టతనిచ్చారు. 365 రోజుల్లో తమకు చెందిన 3 వేర్వేరు క్యాంపస్‌లలో కేవలం 3 ఈవెంట్లను మాత్రమే నిర్వహించామని చెప్పారు. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థుల రోజువారీ తరగతులకు ఎలాంటి భంగం కలగలేదని ఆమె స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం, అలాగే ఇటీవల ఉన్నత విద్యామండలి జారీ చేసిన అన్ని రకాల మార్గదర్శకాలను, ఆదేశాలను తమ విద్యాసంస్థలు తు.చ. తప్పకుండా పాటిస్తాయని ప్రీతిరెడ్డి వెల్లడించారు. కాలేజీల్లో వేడుకలు లేదా కార్యక్రమాలు జరిగినప్పుడు యాజమాన్యం మాత్రమే కాకుండా, విద్యార్థులు కూడా తగినంత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భద్రత, వారి భవిష్యత్తుకు తమ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ అత్యధిక ప్రాధాన్యత ఇస్తాయని ఆమె పేర్కొన్నారు.

హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ వద్ద మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ధర్నా

వైసీపీ నేతలను బైండోవర్ కేసుల పేరుతో పోలీసులు వేధిస్తున్నారన్న వంశీ

పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయింపు.. భారీగా ట్రాఫిక్ జామ్

కేవలం వైసీపీ వారిపైనే బైండోవర్లా అంటూ వంశీ మండిపాటు



తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ పార్టీ శ్రేణులతో కలిసి హనుమాన్ జంక్షన్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. రహదారి డివైడర్‌పై కూర్చుని నిరసన తెలపడంతో కాసేపు భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.బాపులపాడు మండలానికి చెందిన సుమారు 20 మంది వైసీపీ నాయకులను పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా స్టేషన్‌కు పిలిపించి వేధిస్తున్నారని వంశీ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో సీఐ, ఎస్సైలతో వంశీ తీవ్ర వాగ్వాదానికి దిగారు. మరోవైపు, స్థానిక ఎన్నికల నేపథ్యంలో గతంలో కేసులు ఉన్నవారిని శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు జాగ్రత్తగా బైండోవర్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.పోలీసుల సమాధానంపై వంశీ తీవ్రంగా స్పందించారు. కేవలం వైసీపీ వారితోనే శాంతిభద్రతల సమస్య వస్తుందా, అధికార టీడీపీ వారికి ఇవి వర్తించవా అని నిలదీశారు. ఏదైనా సమస్య ఉంటే చట్టప్రకారం నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హనుమాన్‌జంక్షన్ ఎస్సై తీరుపై జిల్లా ఎస్పీతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వంశీ హెచ్చరించారు. అనంతరం పోలీసులు ఆయనతో మాట్లాడి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

ఏపీకి పెట్టుబడుల వెల్లువ.. తొలి రోజే రూ.1,57,607 కోట్ల పెట్టుబడులు..!



విశాఖపట్నం వేదికగా జరుగుతున్న సీఐఐ 31వ భాగస్వామ్య సదస్సులో ఏపీకి పెట్టుబడులు వెల్లువ కొనసాగుతున్నాయి. సదస్సు తొలిరోజే రాష్ట్రానికి భారీ పెట్టుబడుల ప్రకటనలు వచ్చాయి. మంత్రి నారా లోకేశ్ సమక్షంలో పారిశ్రామికవేత్తలు ఏపీ ప్రభుత్వంతో భారీగా అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. మొత్తం రూ.1,57,607 కోట్ల విలువైన 35 ఒప్పందాలు జరిగాయని అధికారులు ప్రకటించారు. వీటి ద్వారా రాష్ట్రంలో 52,956 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 30 ఎంఓయూలు, 5 జీఓల ద్వారా ఈ పెట్టుబడులు వస్తాయని అధికారులు పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర పారిశ్రామిక రంగం కొత్త పుంతలు తొక్కనుంది. ఈ సదస్సులో రెన్యువబుల్ ఎనర్జీ, మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్, హెల్త్‌కేర్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు వచ్చాయి. మెగా ఇంజనీరింగ్ సంస్థ మూడు ఎంఓయూల ద్వారా ఏకంగా రూ.39,400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ సంస్థ పెట్టుబడులతో 12,940 ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. రష్మీ మెటలర్జికల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.18,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. క్లీన్ మ్యాక్స్ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్ పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.41 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. యునైటెడ్ టెలికం లిమిటెడ్ సైతం రూ.9,053 కోట్ల పెట్టుబడికి ఒకే చెప్పింది. ఏపీలో లక్షలాది ఉద్యోగాల జాతర.. కియా, గూగుల్, ఎల్జీ, కాగ్నిజెంట్ భారీ పెట్టుబడులు.. రెన్యూ ఫోటోవోల్టాయిక్స్ – రూ.8,500 కోట్లు పెట్టుబడికి ముందుకొచ్చింది. దీంతో 800 ఉద్యోగాలు రానున్నాయి. రెన్యూ ప్రైవేట్ లిమిటెడ్ రూ.42 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. దీంతో 1,500 ఉద్యోగాలు రానున్నాయి. చీ.హా.చీ మాగ్నెటెక్ – 3,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. దీంతో 1,000 ఉద్యోగాలు రానున్నాయి. సెలాక్స్ గ్రీన్‌మెట్ రూ.1,800 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. ఈ పెట్టుబడితో 1,000 ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. వెల్స్పన్ గ్రూప్ రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. దీంతో 3,500 మందికి ఉపాధి లభించనుంది. ఎవర్‌వోల్ట్ సోలార్ టెక్నాలజీ రూ.2,350 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకుంది. దీంతో 1,200 ఉద్యోగాలు రానున్నాయి. హీరో మోటార్ కార్ప్ రూ.1,457 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. దీంతో 1,000 ఉద్యోగాలు రానున్నాయి. తొలిరోజే ఈ స్థాయిలో పెట్టుబడుల ఒప్పందాలు కుదరడంతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు భారీగా పెరిగే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో మరిన్ని సంస్థలు పెట్టుబడులకు ముందుకొస్తాయని అధికారులు చెబుతున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఐదేళ్లలో 514 శాతం రాబడి ఇచ్చిన మల్టీబ్యాగర్ స్టాక్ ఇదే..!



కెమికల్ రంగంలోని మల్టీబ్యాగర్ స్టాక్ టీజీవీ ఎస్ఆర్ఏఏసీ 2026 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికానికి గాను బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించిన నేపథ్యంలో గురువారం నాటి ట్రేడింగ్‌లో 7.71%కి పైగా లాభపడింది. బుధవారం రూ.120.65 వద్ద ముగిసిన ఈ షేరు గురువారం బీఎస్ఈలో రూ.125.50 వద్ద ప్రారంభమై, నవంబర్ 12న ఇంట్రాడే గరిష్ట ధర రూ.137.80ని తాకింది. 2027 ఆర్థిక సంవత్సరం (27) రెండో త్రైమాసికంలో టీజీవీ ఎస్ఆర్ఏఏసీ అద్భుతమైన పనితీరును కనబరిచింది. కంపెనీ నికర లాభం గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలోని రూ.37.05 కోట్ల నుంచి 50.4% వృద్ధితో రూ.55.72 కోట్లకు చేరుకుంది. కంపెనీ పన్నుకు ముందు లాభం 26 రెండో త్రైమాసికంలోని రూ.49.89 కోట్ల నుంచి 27 రెండో త్రైమాసికంలో రూ.76.84 కోట్లకు పెరిగింది. కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 18.1 శాతం వృద్ధితో 27 రెండో త్రైమాసికంలో రూ.590.47 కోట్లకు చేరుకుంది. మొత్తం ఆదాయం కూడా 26 రెండో త్రైమాసికంలోని రూ.503.18 కోట్ల నుంచి రూ.596.57 కోట్లకు పెరిగింది, ఇది కంపెనీ మొత్తం నిర్వహణ పనితీరులో వృద్ధిని సూచిస్తోంది. నిర్వహణ పరంగా చూస్తే సెప్టెంబర్ త్రైమాసికానికి టీజీవీ ఎస్ఆర్ఏఏసీ ఎబిట్డా రూ.111 కోట్లుగా నమోదైంది. ఇది గత ఏడాదితో పోలిస్తే 19.4% పెరుగుదల. దీని ఎబిట్డా మార్జిన్ 18.78 శాతంగా ఉంది. ఇది ఆదాయంతో పాటు నిర్వహణ ఆదాయాలు కూడా మెరుగుపడ్డాయి. ాశ్రీంశీ =ముఃు నాడు ఏఐని శాసించిన దిగ్గజం నేడు దీన స్థితిలో.. రూ. లక్షల కోట్ల నష్టాలతో భోరుమంటున్న ఇన్వెస్టర్లు.. మొత్తంమీద 27 రెండో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం, నిర్వహణ ఆదాయాలు, లాభదాయకతలో వృద్ధిని నమోదు చేసింది. ఆదాయ వృద్ధితో పోలిస్తే నికర లాభంలో మరింత గణనీయమైన పెరుగుదల కనిపించింది. టీజీవీ ఎస్ఆర్ఏఏసీ షేర్లు గత వారం రోజుల్లో 10.45 శాతం పెరిగాయి. గత రెండు వారాల్లో 15 రాబడి ఇచ్చాయి. అయితే గత నెలలో ఈ షేరు సాధించిన లాభాలు 5.70 శాతానికి పరిమితమయ్యాయి. ఇది ఇటీవల నమోదైన భారీ పెరుగుదల తర్వాత కొంత స్థిరీకరణ దశలో ఉన్నట్లు కనపిస్తోంది. గత మూడు మరియు ఆరు నెలల కాలంలో టీజీవీ ఎస్ఆర్ఏఏసీ షేర్లు 23 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఈ షేరు 18 శాతం రాబడిని అందించింది. ఇది 2026లో ఇప్పటివరకు సానుకూల పనితీరును కనబరుస్తోంది. దీర్ఘకాలిక పనితీరును పరిశీలిస్తే గత ఏడాది కాలంలో టీజీవీ ఎస్ఆర్ఏఏసీ షేర్లు 13.32 శాతం, రెండేళ్ల కాలంలో 18 శాతం లాభపడ్డాయి. మరింత సుదీర్ఘ కాలంలో అంటే మూడేళ్లలో ఈ షేరు 24 శాతం వృద్ధిని సాధించింది. గత దశాబ్ద కాలంలో టీజీవీ ఎస్ఆర్ఏఏసీ షేర్లు అద్భుతమైన రాబడులను అందించాయి. ఐదేళ్లలో 147 శాతం, పదేళ్లలో 514 శాతం మేర రాబడి అందించాయి. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

మరోసారి సిగరెట్ల ధరలను పెంచిన ఐటీసీ.. !



ఐటీసీ తన సిగరెట్ల ధరను మరోసారి పెంచింది. తన గోల్డ్ ఫ్లేక్ రెగ్యులర్ సైజ్ ఫిల్టర్ టిప్స్'- 69 మిమీ) సిగరెట్ ప్యాక్ ధరను రూ.125 నుంచి రూ.135కి పెంచింది. అంటే ఒక ప్యాక్ పై రూ.10 పెంచింది. 2026 సంవత్సరంలో ఈ బ్రాండ్‌కు సంబంధించి ధర పెరగడం ఇది రెండోసారి. అంతకుముందు ఫిబ్రవరిలో ధరను రూ.95 నుంచి రూ.125కి పెంచింది. ఒక్కో ప్యాకెట్ పై రూ.30 మేర పెంచిన విషయం తెలిసిందే. ఐటీసీ సిగరెట్ వ్యాపారంలో 'గోల్డ్ ఫ్లేక్ ఒక కీలకమైన ప్రొడక్ట్ గా ఉంది. ఇది కంపెనీ మొత్తం సిగరెట్ విక్రయాలలో దాదాపు 30–35% వాటాను కలిగి ఉంది. లాభాలకు ఈ బ్రాండ్ ఇచ్చే సహకారం ఇంకా ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు, కాబట్టి ఈ విభాగంలో ధరల నిర్ణయాలు ఐటీసీ మొత్తం సిగరెట్ వ్యాపారానికి చాలా ముఖ్యమైనవి. అందువల్ల ధరలను నిర్ణయించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ధరలను పెంచడం ద్వారా పన్నుల భారాన్ని కొంతవరకు అధిగమించవచ్చు. కానీ ధరలను మరీ ఎక్కువగా పెంచితే, వినియోగదారులు అక్రమ (చట్టవిరుద్ధమైన) ప్రత్యామ్నాయాల వైపు మళ్లే ప్రమాదం ఉంది. ఐటీసీ విక్రయాలలో లాభదాయకతలో 'గోల్డ్ ఫ్లేక్' కీలక పాత్ర పోషిస్తున్నందున ఈ విభాగంలో భవిష్యత్తులో తీసుకునే ధరల నిర్ణయాలపై అందరి దృష్టి ఉంటుంది. ప్రస్తుతం ఐటీసీ తన ఆర్థిక పనితీరు విషయంలో కొంత ఒత్తిడిని ఎదుర్కొంటోంది. సెప్టెంబర్ త్రైమాసికంలో కంపెనీ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 20.1 శాతం తగ్గి రూ.5,180 కోట్ల నుంచి రూ.4,137.12 కోట్లకు పడిపోయింది. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. నష్టాల నుంచి బయటపడిన షేర్ మార్కెట్.. అయినా ఇన్వెస్టర్ల గుండెల్లో దడ.. దీనికి ప్రధాన కారణం సిగరెట్ వ్యాపారంపై పన్నులు ఊహించని స్థాయిలో పెరగడమే. గత బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్నులు పెంచింది. దీంతో కంపెనీ మార్జిన్లపై ప్రభావం పడింది. పెంచిన పన్ను భారాన్ని వినియోగదారులపై మోపాలని భావించింది. అందుకే రెండుసార్లు సిగరెట్ల ధరలను పెంచింది. అయినప్పటికీ సిగరెట్ బిజినెస్ ఆశించిన స్థాయిలో రాణించ లేదు. రెండో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 1.8% పెరిగి రూ.18,081 కోట్ల నుంచి రూ.18,401 కోట్లకు చేరుకుంది. సిగరెటేతర వ్యాపారాలు కొంత ఊరటనిచ్చాయి. ముఖ్యంగా ఎఫ్ఎంసిజి (– ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్) విభాగం గత 14 త్రైమాసికంలో అత్యధిక ఆదాయ వృద్ధిని నమోదు చేసింది. సిగరెట్ల ధరలు పెంచడం వల్ల వచ్చే త్రైమాసికంలో ఐటీసీ సిగరెటు బిజినెస్ లో గ్రోత్ ఉండే అవకాశం ఉంది. ఒక వేళ వచ్చే బడ్జెట్ లో పొగాకు ఉత్పత్తులపై పన్ను తగ్గిస్తే లాభాలు భారీగా పెరిగే అవకాశం ఉంది. అయితే కేంద్రం పొగాకు ఉత్పత్తులపై పన్ను పెంచే అవకాశం లేదు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

హల్దీరామ్ స్నాక్స్ ఫుడ్ ఐపీఓ.. రూ.10 వేల కోట్లు సేకరించే అవకాశం..!



స్నాక్స్ మార్కెట్లో దూసుకెళ్తున్న హల్దీరామ్ స్నాక్స్ ఫుడ్ తన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించింది. కంప్లయన్స్ మేనేజ్‌మెంట్, క్రాస్-ఫంక్షన్ కోఆర్డినేషన్ కోసం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఆఫీస్ బాధ్యతలను ఙ్కి అప్పగించింది. సాంప్రదాయ భారతీయ స్వీట్లు, నమ్‌కీన్‌ల తయారీదారు అయిన ఈ సంస్థ రూ.1 లక్ష కోట్లకు పైగా వాల్యుయేషన్‌తో దాదాపు రూ.10,000 కోట్ల (దాదాపు వి1 బిలియన్) ఇష్యూ పరిమాణంతో 2027 చివరిలో పబ్లిక్ లిస్టింగ్‌కు సిద్ధమవుతోందని తెలుస్తోంది. ప్రతిపాదిత లో ప్రస్తుత వాటాదారుల ఆఫర్ ఫర్ సేల్, షేర్ల ఫ్రెష్ ఇష్యూ ఉంటాయని తెలిసింది. భారతదేశ వినియోగదారుల రంగంలో వచ్చే ఏడాది మరో భారీ లిస్టింగ్ జరగనుంది. కోకా-కోలా ఇండియా తన బాట్లింగ్ వ్యాపారమైన హిందుస్థాన్ కోకా-కోలా హోల్డింగ్స్‌ను 1 బిలియన్ డాలర్ల విలువతో లిస్టింగ్ చేయడానికి యోచిస్తోంది. ఈ పానీయాల తయారీ సంస్థ గత వారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వద్ద తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. ఢిల్లీకి చెందిన హల్దీరామ్ స్నాక్స్, నాగ్‌పూర్‌కు చెందిన హల్దీరామ్ ఫుడ్స్ ఇంటర్నేషనల్ విలీనం తర్వాత హల్దీరామ్ స్నాక్స్ ఫుడ్ ఏర్పడింది. రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో రైతు భరోసా..! ఈ కంపెనీలోని ప్రపంచ స్థాయి ప్రముఖ పెట్టుబడిదారులలో టెమాసెక్, ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీ, ఆల్ఫా వేవ్ గ్లోబల్, ఎల్ క్యాటెర్టన్ ఉన్నాయి. అమెరికాకు చెందిన పెట్టుబడిదారు ఎల్ క్యాటెర్టన్ డిసెంబర్ 2025లో పెట్టుబడి పెట్టగా, సింగపూర్‌కు చెందిన టెమాసెక్, ఆల్ఫా వేవ్ గ్లోబల్, యూఏఈకి చెందిన ఇంటర్నేషనల్ హోల్డింగ్ కంపెనీలు మార్చి-ఏప్రిల్ 2025 మధ్య వాటాలను కొనుగోలు చేశాయి. గత సంవత్సరం మార్చి-ఏప్రిల్‌లో జరిగిన పెట్టుబడి, భారతదేశంలోని వినియోగదారుల రంగంలో అతిపెద్ద ప్రైవేట్ ఈక్విటీ ఒప్పందంగా నిలిచింది. ఈ స్నాక్స్ తయారీ సంస్థ విలువ 10 బిలియన్ డాలర్లుగా (రూ.85,000 కోట్లు) అంచనా వేశారు. ముగ్గురు అంతర్జాతీయ పెట్టుబడిదారులు కలిసి హల్దీరామ్ స్నాక్స్ ఫుడ్‌లో దాదాపు 15% వాటాను కొనుగోలు చేయగా, ఆ సమయంలో వ్యవస్థాపక-ప్రమోటర్ అగర్వాల్ కుటుంబం 85 శాతం వాటాను కలిగి ఉంది. డిసెంబర్ కొనుగోలు తర్వాత కంపెనీలో ఎల్ క్యాటెర్టన్ వాటా ఎంత ఉందో నిర్ధారించలేకపోయారు. క్రిసిల్ రేటింగ్స్ నివేదిక ప్రకారం, హల్దీరామ్ స్నాక్స్ ఫుడ్ 2026 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో రూ.7,762 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. దీని ఆపరేటింగ్ మార్జిన్ దాదాపు 19 శాతంగా ఉంది. వ్యాపార ఏకీకరణకు సంబంధించిన ప్రారంభ నిర్వహణ సవాళ్లు, యూఎస్ సుంకాల ప్రభావంతో ఎగుమతులు తగ్గడం వంటి వాటి మధ్య, 2026 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం 9–10% మేర పెరిగే అవకాశం ఉందని క్రిసిల్ నివేదిక పేర్కొంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

చిరు వ్యాపారులకు గుడ్ న్యూస్.. మరో ఐదేళ్ల పాటు ముద్ర రుణాలు..!



ప్రధానమంత్రి ముద్రా యోజన కింద సూక్ష్మ యూనిట్ల కోసం ఉద్దేశించిన రుణ హామీ నిధిని 31 మార్చి 2031 వరకు ఐదేళ్ల కాలానికి కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పీఎం ముద్రా పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి రుణ సంస్థలు 43.34 లక్షల కోట్ల రూపాయల విలువైన 60.36 కోట్లకు పైగా రుణాలను మంజూరు అయ్యాయి. ఐదు వేల కోట్ల రూపాయల కేటాయింపునకు ఆమోదం లభించిందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఇది 12.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ముద్రా రుణాలకు మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. స్టాండ్-అప్ ఇండియా పథకాన్ని 31 మార్చి 2031 వరకు ఐదేళ్ల కాలానికి కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, ఐదేళ్ల వ్యవధిలో అదనంగా 2.5 లక్షల మంది పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం లక్ష్యం. ఏప్రిల్ 2016లో ప్రారంభమైనప్పటి నుంచి ఈ పథకం 2.75 లక్షలకు పైగా మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రుణాలను అందించింది. మహిళలు, ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఈ పథకం పది లక్షల నుంచి కోటి రూపాయల వరకు రుణాలకు హామీ ఇస్తుందని వైష్ణవ్ పేర్కొన్నారు. రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో రైతు భరోసా..! రుణ హామీ కోసం నాలుగు వేల 111 కోట్ల రూపాయల నిధితో ఈ పథకం కాలపరిమితి నాలుగు సంవత్సరాలు ఉంటుందని ఆయన చెప్పారు. నోయిడా మెట్రో రైల్ ప్రాజెక్టులో భాగంగా దాదాపు 8.5 కిలోమీటర్ల మేర విస్తరించి, ఐదు ఎలివేటెడ్ స్టేషన్లను కలిగి ఉన్న ఆక్వా లైన్ మెట్రో రైల్ కారిడార్‌ను నోయిడా సెక్టార్-51 నుంచి గ్రేటర్ నోయిడా సెక్టార్-04 వరకు పొడిగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ కారిడార్ కార్యరూపం దాల్చిన తర్వాత, నోయిడా, గ్రేటర్ నోయిడాలో సుమారు 72 కిలోమీటర్ల క్రియాశీల మెట్రో రైల్ నెట్‌వర్క్ అందుబాటులోకి వస్తుంది. కాగా ముద్ర యోజన కింద రాబోయే ఐదేళ్లల్లో రూ.1.26 లక్షల కోట్ల ముద్రా విలువైన రుణాలను మంజూరు చేసే అవకాశం ఉంది. చిన్న వ్యాపారుల దీని వల్ల లబ్ధి పొందనున్నారు. వారికి రుణాలు సులువుగా అందించేందుకు ఇది ఉపయోగపడనుంది. కేంద్రం రూ.5 వేల కోట్ల నిధి ఏర్పాటు చేయడం ద్వారా బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు నష్టం భయం తగ్గుతుంది. దీని వల్ల రుణాలు వేగంగా మంజూరు అయ్యే అవకాశం ఉంటుంది. ముద్ర యోజనలో కేటరిగిలు ఉంటాయి. శిశు, కిశోర్, తరుణ్ కేటగిరీలుగా విభజించారు. శిశు కేటగిరీ కింద రూ.50 వేల వరకు, కిశోర్ కేటగిరీ కింద రూ.5 లక్షల వరకు, తరుణ్ కేటగిరీ కింద రూ.10 లక్షల వరకు రుణం ఇస్తారు. కిరాణా దుకాణాలు, చిన్న తయారీ యూనిట్లు, సేవా రంగం, చేతివృత్తులవారు, వీధి వ్యాపారులు వంటి చిన్న వ్యాపారులకు రుణాలు తీసుకోవచ్చు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఏపీలో లక్షలాది ఉద్యోగాల జాతర.. కియా, గూగుల్, ఎల్జీ, కాగ్నిజెంట్ భారీ పెట్టుబడులు..



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, సాంకేతిక ముఖచిత్రం వేగంగా మారుతోంది. విశాఖపట్నంలో జరుగుతున్న 31వ సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 వేదికగా అంతర్జాతీయ టెక్, ఆటోమొబైల్ దిగ్గజాలు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ముందుకు రావడంతో యువతకు వేలాది కొత్త ఉద్యోగ అవకాశాల ద్వారాలు తెరుచుకున్నాయి. గూగుల్, కాగ్నిజెంట్, ఎల్‌జి, కియా వంటి దిగ్గజ సంస్థల విస్తరణ ప్రణాళికలు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పెట్టుబడుల గమ్యస్థానంగా నిలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, హెచ్ఆర్‌డి శాఖల మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోకి వస్తున్న ప్రతిష్ఠాత్మక పెట్టుబడుల వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టు.. భారతదేశంలోని డేటా సెంటర్ రంగంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా నిలవనుందని ఆయన తెలిపారు. అలాగే ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ తన నూతన ఇన్నోవేషన్ సెంటర్ ద్వారా రాష్ట్రంలో ఏకంగా 25,000 కొత్త ఉద్యోగాలను సృష్టించనుండగా.. ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్‌జి రూ. 5,000 కోట్ల పెట్టుబడితో తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. దీనికి తోడు, విశాఖపట్నాన్ని ఏఐ మరియు డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలు అంతర్జాతీయ ఇన్వెస్టర్లను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. మరోవైపు ఆటోమొబైల్ రంగంలోనూ రాష్ట్రానికి భారీ ఊతం లభించింది. దక్షిణ కొరియా వాహన తయారీ దిగ్గజం కియా ఆంధ్రప్రదేశ్‌లో రెండవ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు అదనంగా 2 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు కియా ఇండియా ఎండీ, సీఈఓ గ్వాంగ్గు లీ సదస్సులో ప్రకటించారు. ఈ విస్తరణ ద్వారా సుమారు 12,000 కొత్త ఉద్యోగాలు లభించడంతో పాటు, సంస్థ వార్షిక వాహన ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం ఉన్న 4.30 లక్షల నుండి 6 లక్షల యూనిట్లకు పైగా చేరుకోనుంది. ఇది అనంతపురం ప్రాంతంలో ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమల వృద్ధికి మరింత బలాన్ని చేకూర్చనుంది. ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర కరువు ప్రకటన.. 388 మండలాలు విలవిల..సీమలోనే ఎక్కువ.. ఇదే సదస్సులో పాల్గొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు దేశ విమానయాన రంగ భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ప్రపంచ సరఫరా గొలుసులు మారుతున్న తరుణంలో అభివృద్ధిని ఎన్డీఏ ప్రభుత్వం తన ప్రధాన అజెండాగా మార్చుకుందని అన్నారు. నూతన 'ఉడాన్' కార్యక్రమం కింద దేశవ్యాప్తంగా 100 కొత్త విమానాశ్రయాలు, 200 హెలిపోర్టులను నిర్మించి ప్రాంతీయ అనుసంధానాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుండటం రాష్ట్ర ఎగుమతులు, పర్యాటక రంగాలకు గేమ్ ఛేంజర్‌గా మారనుందని పేర్కొన్నారు. అలాగే, గ్లోబల్ సౌత్ దేశాలతో వాయు అనుసంధానాన్ని పెంచడంతో పాటు, ఔషధాలు, త్వరగా పాడైపోయే వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల కోసం వాయు సరుకు రవాణా నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నట్లు నాయుడు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా.. రాబోయే రెండేళ్లలో భారతదేశం సొంతంగా పౌర విమానయాన విమానాలను అభివృద్ధి చేసే దిశగా కీలక అడుగులు వేస్తున్నామని ఆయన ప్రకటించారు. మొత్తంగా, భారీ పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనతో ఆంధ్రప్రదేశ్ నూతన ఆర్థిక శకానికి నాంది పలుకుతోంది.

‘ఇడుపు కాయితం’ టీజర్ వచ్చేసింది.. డిసెంబర్ 11న గ్రాండ్‌గా రిలీజ్!



టాలీవుడ్ వర్గాల్లో ప్రస్తుతం ఆసక్తికరంగా చర్చనీయాంశంగా మారిన చిత్రం ‘ఇడుపు కాయితం’. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే టాలెంటెడ్ హీరో ప్రియదర్శి పులికొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. తెలంగాణ మట్టి వాసన ఉట్టిపడేలా, పల్లెటూరి సంప్రదాయాలు మరియు కుటుంబ భావోద్వేగాల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో ప్రియదర్శి సరసన నాగదుర్గ కథానాయికగా నటిస్తూ ఈ చిత్రంతో వెండితెరకు పరిచయమవుతున్నారు. వంశీరెడ్డి దొండపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు సుకుమార్ రైటింగ్స్ మరియు బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుకుమార్, బన్నీ వాస్, తబితా సుకుమార్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి అందిస్తున్న సంగీతం అదనపు ఆకర్షణగా నిలుస్తోంది. ఇప్పటికే విడుదలైన ‘శ్రీలత’, ‘గడప’, ‘బరాత్ బీట్’ పాటలు శ్రోతలను విపరీతంగా అలరించగా, తాజాగా విడుదలైన టీజర్ సినిమాపై మరింత హైప్‌ను క్రియేట్ చేసింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబరు 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతున్న ఈ చిత్ర టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.

అల్లరి నరేశ్ ఆల్కహాల్.. వచ్చేది అప్పుడే

హీరో అల్లరి నరేశ్ నటించిన తాజా చిత్రం ‘ఆల్కహాల్’. ‘ఫ్యామిలీ డ్రామా’ చిత్రంతో గుర్తింపు పొందిన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 18 న థియేటర్లలోకి తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.సినిమాలు చూడండి కాగా అల్లరి నరేష్ ప్రధాన పాత్రలో నటించగా, రుహానీ శర్మ, నిహారిక ఎన్ఎం కీలక పాత్రలు పోషించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు. అయితే ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. దర్శకుడు మెహర్ తేజ్ మంచి కామెడీ టైమింగ్ పంచ్‌లతో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది.



‘టాక్సిక్’ రిజల్ట్ నన్ను కుంగదీసింది : కియారా అద్వానీ

బాలీవుడ్ ప్రముఖ నటి కియారా అద్వానీ ఇటీవల నటించిన ‘టాక్సిక్’ సినిమా విడుదల సమయంలో తాను ఎదుర్కొన్న అనుభవాలు, భావోద్వేగాల గురించి తాజాగా ఓపెన్ అయ్యారు. సినిమా మొదటి రోజు వచ్చిన భారీ ఓపెనింగ్ కలెక్షన్లను చూసి అంతా సంతోషించినప్పటికీ, ఆ తర్వాత సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోవడం తన బృందానికి ఎంతో బాధ కలిగించిందని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఆ తొలి వారాంతంలో ఈ పరాజయం తనను ఎంతగానో కుంగదీసిందని, ఆ క్షణాలు తనను తీవ్ర నిరాశకు గురిచేశాయని కియారా పేర్కొన్నారు. అయితే, తన సాధారణ కంఫర్ట్ జోన్‌ను పూర్తిగా పక్కన పెట్టి, కెరీర్‌లోనే ఎంతో సవాల్‌తో కూడిన ఒక విభిన్నమైన పాత్రను పోషించానని, ఆ పాత్రకు మాత్రం ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కడం తనకు కాస్త ఊరటనిచ్చిందని చెప్పారు. ఈ సందర్భంలో పెళ్లి తర్వాత సినిమాలలో రొమాంటిక్ సన్నివేశాలలో నటించడంపై వస్తున్న ట్రోల్స్, విమర్శల గురించి కూడా ఆమె స్పందించారు. తన భర్త, ప్రముఖ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా ఈ విషయంలో ఎంతో మెచ్యూరిడ్‌గా వ్యవహరించారని కియారా కొనియాడారు. పెళ్లి తర్వాత రొమాంటిక్ సీన్లలో నటించడంపై సిద్ధార్థ్ ఎలాంటి అభ్యంతరం తెలపకపోగా, ఆ విషయాన్ని అసలు పట్టించుకోలేదని, ఎప్పుడూ తనతో ఆ గురించి ప్రస్తావించనేలేదని ఆమె వెల్లడించారు. తమ వివాహం తర్వాత ఈ అంశంపై ఇద్దరూ ఎప్పుడూ మాట్లాడుకోలేదని, ఆయనకు దీనిపై ఎలాంటి నెగెటివ్ అభిప్రాయం లేదని స్పష్టం చేశారు.





కోలీవుడ్‌లో సూర్య సరికొత్త చరిత్ర.. మూడు సినిమాలతో రూ.800 కోట్ల మైలురాయి!

టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న స్టార్ హీరో సూర్య, ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో మరోసారి నిరూపిస్తున్నారు. 2026వ సంవత్సరం సూర్య కెరీర్‌లోనే అత్యంత అద్భుతమైన సంవత్సరంగా నిలుస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే వరుస విజయాలతో దూసుకుపోతున్న ఆయన, బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగిస్తున్నారు. కేవలం మూడు సినిమాలతోనే కోలీవుడ్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ ఏకంగా రూ.800 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి సరికొత్త రికార్డు సృష్టించారు. ప్రస్తుతం సూర్య నటించి, బాక్సాఫీస్ వద్ద భారీ విజయంతో దూసుకుపోతున్న (సీన్) సినిమా కలెక్షన్ల పరంగా అదరగొడుతోంది. విడుదలైన ప్రతీ చోటా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన తెచ్చుకుంటున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ వద్ద తన జోరును ఇంకా కొనసాగిస్తూ విజయవంతంగా ప్రదర్శించబడుతోంది. ఈ సినిమా త్వరలోనే రూ.300 కోట్ల మార్కును చేరుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఒకవేళ ఈ చిత్రం ఈ అద్భుతమైన మైలురాయిని అందుకుంటే, సూర్య ఖాతాలోని మొత్తం వసూళ్లు ఏకంగా రూ.900 కోట్లకు చేరుకుంటాయి. ఇది కోలీవుడ్ ఇండస్ట్రీలో ఒక సరికొత్త సంచలనమనే చెప్పాలి. అంతేకాదు, ఈ ఏడాది సూర్య సాధించిన మరో అరుదైన ఘనత కోలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఒకే కేలండర్ ఏడాదిలో వరుసగా మూడు రూ.200 కోట్ల పైచిలుకు గ్రాసర్లను (200 జతీశీతీవ +తీశీంంవతీం) అందించిన ఏకైక తమిళ హీరోగా సూర్య అరుదైన చరిత్ర సృష్టించారు. ఎలాంటి అడ్డంకులనైనా ఎదుర్కొంటూ తన స్టార్ పవర్ ఏమాత్రం తగ్గలేదని ఆయన ఈ వరుస బ్లాక్‌బస్టర్లతో నిరూపించారు. ప్రేక్షకులను అలరించే వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ సూర్య బాక్సాఫీస్ రేసులో దూసుకెళ్తుండటంతో అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆయనపై అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040